ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -103 పేజీలు - 08 వెల - 03/- గురువారం 24 జూలై 2025

# పెట్టుబడులకు గేట్‌వే ఏపీ...!!

## అపార అవకాశాలున్నాయి.. పెట్టుబడులతో రండి
## యూఏఈ పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు పిలుపు

**ఏడాదిలో 120 బిలియన్ డాలర్ల**
**పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం**
**పారిశ్రామికవేత్తలకు నమ్మకం ముఖ్యం**
**నేనే వారికి సమన్వయకర్తగా ఉంటా**
**ఏపీలో విస్తృతంగా వనరులు ఉన్నాయి**
**భారత్‌కు వచ్చాక ముందు ఏపీని చూడండి**
**ఇన్వెస్టోపియా గ్లోబల్-ఏపీ సదస్సులో సీఎం**




విజయవాడ, **జులై 23 (రిపబ్లిక్ న్యూస్)**సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని తెలిపారు. ఏడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని కొనియాడారు. సరికొత్త ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని నొక్కిచెప్పారు. మిగతాది 2లో...

# పెట్టుబడులపై మరో ముందడుగు

**ప్రతిష్ఠాత్మక సంస్థల పెట్టుబడులు**
**విశాఖలో నాలుగు సంస్థల ఏర్పాటుకు అంగీకారం**
**సిఎం చంద్రబాబు సమక్షంలో 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం**
**భవిష్యత్ పెట్టుబడులకు అనుగుణంగా విశాఖ మాస్టర్ ప్లాన్**



అమరావతి, **జులై 23 (రిపబ్లిక్ న్యూస్)** ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్... మంత్రివర్గ సహచరులతో కలిసి పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిష్టాత్మత సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో మరో అడుగు ముందుకు పడింది. కొత్తగా మరో 4 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన సిఫి, సత్వా, బివిఎం, ఎఎన్ఎస్ఆర్ సంస్థలు రూ.20,216 కోట్ల పెట్టుబడులకు ముందుకు రాగా... ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ... సమావేశంలో ఆయా పెట్టుబడులు గురించి వివరించారుమిగతాది 2లో...

# విశాఖతో నాకు మంచి అనుబంధం ఉంది

**నా వ్యాఖ్యలను కొందరు విమర్శిస్తున్నారు**
**వారంతా కూపస్థ మండూకాలు మాత్రమే**
**విశాఖలో హరిహరవీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్**



# అరాచక పాలన

## మిథున్ రెడ్డి పరామర్శించిన పెద్దిరెడ్డి...

ఏపీ రాజకీయాల్లో అత్యంత చర్చనీయాంశంగా మారిన లిక్కర్ స్కామ్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టై, ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. ఆయనకు కోర్టు ఆగస్టు 1వ తేదీ వరకూ రిమాండ్ విధించింది. ఈ సమయంలో.. జైల్లో ఉన్న తన కుమారుడిని పరామర్శించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మిగతాది 2లో...



## ట్రంప్ వ్యాఖ్యల పై వివరణ ఇవ్వడంలో

# ప్రధాని మోడీ విఫలం

**భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు**
**వివరణ ఇవ్వడంలో ప్రధాని మోడీ విఫలం**
**మండిపడ్డ విపక్షనేత రాహుల్ గాంధీ**



న్యూఢిల్లీ, **జులై 23 (రిపబ్లిక్ న్యూస్)**భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారని, దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ మిగతా2లో...

## బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా

# తాత్సారం

**మత ప్రాతిపదికన**
**రిజర్వేషన్లు లేనేలేవు**
**వెనకబాటుతనం**
**ప్రాతిపదకిన గుర్తింపు**
**పార్లమెంటులో ఒత్తిడి**
**తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా..**
**ఢిల్లీలో మీడియా**
**సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**





న్యూఢిల్లీ, **జులై 23 (రిపబ్లిక్ న్యూస్):**తెలంగాణ ప్రభుత్వం పంపిన బిసి రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం బిల్లును ఆమోదించక పోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ మిగతాది 2లో...

## పార్లమెంట్‌లో ఆగని

# విపక్షాల రగడ

**- మూడోరోజూ ఉభయసభలు వాయిదా**



న్యూఢిల్లీ, **జులై 23 (రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ మిగతాది 2లో...

# పెట్టుబడులకు గేట్‌వే ఏపీ...!!

(మొదటి పేజి తరువాయి)

ఏపీలో 2026 జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తామని ప్రకటించారు. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం హర్షణీయమని అన్నారు. ఇదే సందర్భంలో దుబాయ్‌ను చూస్తుంటే తనకు అసూయ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని, పట్టుదలకు అది నిదర్శనంగా నిలిచిందని అన్నారు. విజయవాడలో నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సుకు సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయి. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరం అన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యం. నూతనంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టు-కొస్తున్నాయి. యూఏఈతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి.ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో భారత్‌కు అపార అవకాశాలు వచ్చాయి. ఉమ్మడి ఏపీలో విజన్ 2020 రూపొందించి రాష్ట్రాభివృద్ధి మెరుగుపరిచాం. రాష్ట్రంలో 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 575 సేవలు అందిస్తున్నాం. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి తీసుకొస్తున్నాం. మెరుగైన సాంకేతికతతో అద్భుతాలు సృష్టించే కాలమిది. ఆరోగ్యం, సంపద, సంతోషకర సమాజ స్థాపనే మా లక్ష్యం. ప్రభుత్వం, ప్రైవేటు- భాగస్వామ్యంతో రహదారుల వంటి అన్ని పనులు చేస్తున్నాం అని తెలిపారు. కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం.. పబ్లిక్, ప్రైవేటు-, పీపుల్ పార్టనర్‌షిప్. లులు మాల్ అంతర్జాతీయంగా రిటైల్ కేంద్రాలు నిర్వహిస్తోంది. దావోస్‌లో నాలుగైదు సార్లు లులు మాల్ ప్రతినిధులను కలిసి ఏపీలో పెట్ట-బడులు పెట్టాలని కోరాం. విజయవాడ, విశాఖలో లులు మాల్స్ ఏర్పాటుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడకు విస్తృత అవకాశాలు ఉన్నాయి. మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీనే. గ్రీన్ ఎనర్జీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే గూగుల్ విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని వివరించారు. ఆరోగ్య రంగంలోనూ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో పనిచేస్తున్నాం. సుందరమైన హరిత



నగరంగా అమరావతిని నిర్మిస్తాం. ఈ ఏడాది 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షిస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం మార్చుకున్నాం. రాష్ట్రంలో మౌలిక వసతులకు ఎలాంటి కొరత లేదు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. నీటి వనరుల పరంగా, వ్యవసాయ రంగంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని సీఎం వివరించారు. నేను జనవరిలో అబ్దులా బిన్‌ను కలిశాను.. అప్పుడు ముందు ఏపీకి రావాలని కోరాను. ఏపీ గురించి మీకు అప్పుడే అర్థం అవుతుందని చెప్పాను. ఇచ్చిన మాట ప్రకారం ఆయన ముందు ఆంధ్రప్రదేశ్‌కే వచ్చారు. యూఏఈని ఓ దేశంగా చూస్తే ప్రతి దేశానికి కొంత అడ్వంటేజ్ ఉంటుంది. దుబాయ్ ప్రాంతంలో 50 డిగ్రీల టెంపరేచర్, ఎడారి ఉన్నా ఆ ప్రాంతాన్ని వారు స్వర్గంలా మార్చారు. అక్కడి అభివృద్ధిని చూశానని.. వారు ఇంటర్నెట్ సిటీకి రూపకల్పన చేస్తే.. నేను హైటెక్ సిటీ ఏర్పాటు- చేశా. 2021లో మనం కరోనా వల్ల భయపడ్డాం.. ఆ సమయంలో యూఏఈ ఇస్టోపియాను తీసుకువచ్చారు. డిఫరెంట్‌గా ఆలోచిస్తే మనం ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం. ఇండియాను ఎవ్వరూ వ్యాపార పరంగా విస్మరించలేరు. డెమోగ్రఫిక్, డివిడెంట్ కేవలం ఇండియాకు మాత్రమే ఉంది. చాలా దేశాలు వయస్సు సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయి. ఇండియాలో సరైన సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉన్నారు' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. '2024 నుంచి 2025లో వంద బిలియన్ యూఎస్ డాలర్ల వ్యాపారం యూఏఈకి ఇండియాకు మధ్య జరిగింది. గత పదేళ్లగా 11వ స్థానం నుంచి నాల్గో స్థానానికి ఇండియా చేరుకుంది. 2047కి ఇండియా ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతుంది. ఆదిశగా మేము ప్రయత్నం చేస్తున్నాం. జనవరి 1వ తేదీ నాటికి మొదటి క్వాంటం కంప్యూటింగ్ ఏపీ నుంచి పనిచేస్తుంది. మీరు ఇండియాలో పెట్టు-బడులు పెడితే అన్ని అనుమతులు ఆన్‌లైన్ ద్వారా ఇస్తాం. మీరు ఏ ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం లేదు. మా హ్యాండ్ హోల్డింగ్ ఉంటుంది. దుబాయ్, యూఏఈ ప్రభుత్వాలు ఈ విషయంలో చాలా బాగా పనిచేశాయి. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా నినాదం.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ నినాదం. ఏపీకి యూనిక్ అడ్వాంటేజ్‌లు ఉన్నాయి. 1000 కిలోమీటర్ల తీరప్రాంతం ఉంది. ఉత్తర, దక్షిణ భారత దేశాలను రైల్వే ద్వారా కలిపేది విజయవాడ మాత్రమే. ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు మన పోర్టుల ద్వారా కనెక్ట్ కావాలని అనుకుంటు-న్నాయి. ఏ ఇతర రాష్ట్రాలు పెట్టు-బడిదారులకు ఇంత బలాన్ని ఇవ్వలేదు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ, పోర్టులు ఉండటం అమ్మోనియా, గ్రీన్ ఎనర్జీలకు ఎంతో కీలకం అవుతాయి. మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీ నుంచి వస్తుంది. పాపికొండలు, అరకు వ్యాలీ, లంబసింగి లాంటి ప్రాంతాలు మదనపల్లి, అనేక దేవాలయాలు రాష్ట్రంలో ఉన్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి మక్కా వరకూ నేరుగా విమానం పంపుతాం. కమర్షియల్, హస్పిటాలిటీ-, టూరిజంలలో అనేక ఉపయోగాలు ఉన్నాయి. త్వరలోనే విశాఖకు గూగుల్ వస్తుందని.. ప్రపంచంలోనే అతిపెద్ద డేటాసెంటర్ పెడుతోంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సదస్సుకు పలు దేశాల ప్రతినిధులు హాజరై పెట్టుబడి అవకాశాలు, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్ - యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. పెట్టుబడులకు ముఖద్వారంగా ఏపీ అనే అంశంపై సీఎం మాట్లాడారు. ఈ సమావేశంలో ఇన్వెస్టోపియా సీఈఓ డాక్టర్ జీన్ ఫేర్స్, సీఐఐ వైస్ ప్రెసిడెంట్, భారత్ బయోటెక్ ఎండీ డాక్టర్ సుచిత్ర కె.ఎల్ల, పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా తాత్సారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరఫున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన పక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్ షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా..? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్ కమిటీ- ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం. అడిగిన వివరాలు ఇస్తాం. పబ్లిక్ డొమైన్ లో పెట్టేటప్పుడు.. అన్ని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తాం. క్యాబినెట్‌లో చర్చించి, శాసన సభలో ప్రవేశ పెడతాం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. మతాలు ప్రాతిపదిక కాదు. వెనుకబాటు తనమే మా ప్రాతిపదిక. బీజేపీ తొండి వాదన చేస్తోంది. తమ దగ్గర రీసెర్చ్ అండ్ అనాలసిస్ వివరాలు ఉన్నాయని సిఎం వివరించారు.

# పెట్టుబడులపై మరో ముందడుగు



(మొదటి పేజీ తరువాయి)

. ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలు వెల్లడించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశించారు. పూణె, బెంగుళూరు వంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటు-వంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయం-రైలు కనెక్టవిటీ-, హైవే రోడ్లు, మెట్రో వంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరు వంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు- చేయడంతో పాటు- సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టు-బడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-ఎండాడలో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి. సిఫీ -టెక్నాలజీస్ ప్రముఖ ఐటీ- కంపెనీలలో ఒకటి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ -టె-క్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ -టె-క్నాలజీస్ లిమి-టె-డ్ రూ.3,621 కోట్ల టర్నోవర్, సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమి-టె-డ్ రూ.1,114 కోట్ల టర్నోవర్ కలిగివుంది. రెండు ప్రాజెక్టులుగా వివిధ దశల్లో ఏపీలో తమ సంస్థను ఏర్పాటు- చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. సత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ-, ఐటీ-ఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో అనుభవం ఉంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న సత్వా... 80 మిలియన్ చదరపు అడుగుల మేర కార్యాలయ సముదాయాలను నిర్మిస్తోంది. కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం ఎనర్జీ, రెసిడెన్సీ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ విశాఖలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు- చేయనుంది.

గ్రేడ్ ఏ ప్లస్ ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయీ రెసిడెన్సెస్ వంటివి ఏర్పాటు- చేయనుంది. కపిల్ గ్రూపు సంస్థకు గతంలో ఫైనాన్సియల్ సర్వీసెస్, స్టార్ హోటల్స్, ఐటీ- పార్క్ నిర్మాణంలో అనుభవం ఉంది. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది. లక్షా 50 వేల మంది ఉద్యోగులతో ఉన్న 12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం కలిగిఉంది. కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీ-లో 11, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టు-బడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,94,454 కోట్ల విలువైన పెట్టు-బడులు వస్తున్నాయి. అలాగే 5,56,568 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

# భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

కాల్పుల విరమణ చేయించారనా ? కానీ అలా చెప్పలేరు. అయినా అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్టు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు ? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడం లేదు. అది వాస్తవం అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్టు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధ విమానాలు కూలిపోయినట్టు- పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు- కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

# పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్ ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. అయితే ఈ నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రాయ్ తిరస్కరించారు. వెంటనే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. శ్రీలంక నావికాదళం భారతీయ జాలర్లను అరెస్ట్ చేసిన అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె ఎంపి వైకో యత్నించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిపట్టు-దలతో చర్చకు తిరస్కరించింది. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్‌సభలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వెల్‌లోకి దూసుకువెళ్లారు. మొదట చైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన కొంతసేపటికే సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు- చైర్మన్ ప్రకటించారు. ఎలాంటి చర్చ, కార్యకలాపాలు లేకుండా ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి.

# విశాఖతో నాకు మంచి అనుబంధం ఉంది

## నా వ్యాఖ్యలను కొందరు విమర్శిస్తున్నారు

## వారంతా కూపస్థ మండూకాలు మాత్రమే

## విశాఖలో హరిహరవీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్

విశాఖపట్నం, **జులై 23 (రిపబ్లిక్ న్యూస్)** తనకు విశాఖతో మంచి అనుబంధం ఉందని అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. ఇదే విషయాన్ని చెబితే.. 'పవన్‌కల్యాణ్ ఎక్కడికి వెళ్తే అక్కడే పుట్టాను.. అక్కడే పెరిగాను అంటాడు' అంటూ కొందరు విమర్శిస్తుంటారని, అయితే వాళ్లంతా కూపస్థమండూకాలని, అంతకు మించి ఆలోచించలేరని చురకలంటించారు. తన పేరే పవన్ అన్న ఆయన.. అంతా ఉంటానని అన్నారు. పవన్‌కల్యాణ్ కీలక పాత్రలో నటించిన పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' విశాఖలో ప్రీ-రిలీజ్ వేడుక జరిగింది. ఈ మూవీ జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా విశాఖతో నాకు మంచి అనుబంధం ఉంది. నటనలో ఓనమాలు ఇక్కడే దిద్దుకున్నా. నా గురువు సత్యానంద్ ఉత్తరాంధ్ర ఆటాపాట నా గుండెల్లో అణువణువునా నింపేశారు. ఆయన వద్ద నటన కాదు.. ధైర్యంగా ఎలా ఉండాలో నేర్చుకున్నా. ఆయన నాకు జీవిత పాఠాలు నేర్పారు. చిన్నప్పటి నుంచి నాకు కోరికలు ఉండేవి కావు. అన్యాయం జరిగితే ఎదురుదాడి చేయాలని అనిపించేది. సినిమాలు చేయాలని, డబ్బులు సంపాదించాలని ఎప్పుడూ అనుకోలేదు. ఒక అభిప్రాయాన్ని చెప్పాలనుకున్నప్పుడు ధైర్యంగా చెప్పాలని సత్యానంద్ నేర్పించారు. అన్నయ్య, వదినలు నన్ను నమ్మారు. వాళ్లే నాకు కనిపించే దైవాలు. నటన కన్నా కూడా నాకు సినిమా మేకింగ్‌పై ఆసక్తి ఏర్పడింది. నేను ఏ సినిమా చేసినా ఒక టెక్నీషియన్‌గా ఆలోచిస్తా. అందుకే నిజ జీవితంలో ఏం చేయగలనో అదే నా సినిమాల్లో చేస్తానని అన్నారు. మనం ఈ సినిమా గురించి మాట్లాడుకుంటున్నామంటే దర్శకుడు క్రిష్ కారణం. ఆయనే ఈ కథను తీర్చిదిద్దారు. అంతేకాదు, 20-30శాతం షూటింగ్ కూడా ఆయనే పూర్తి చేశారు. వ్యక్తిగత కారణాలతో ప్రాజెక్ట్ నుంచి తప్పుకొన్నా, జ్యోతికృష్ణ ఈ మూవీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. నేను చేయాల్సిన పని మాత్రమే చేస్తా. ఫలితం దేవుడికి వదిలేస్తా. గతంలో నియంతృత్వ పోకడలు కలిగిన వ్యక్తుల్ని ఎదుర్కొన్నామంటే అది మీరిచ్చిన ప్రోత్సహమే కారణం. ఫిల్మ్ మేకింగ్‌కు కుల, మతాలు లేవు. మేమంతా మీకు ఆనందం కలిగించడానికి ప్రయత్నం చేస్తాం. అలాంటి నేను ఈ సినిమా మేకింగ్ విషయంలో భయపడుతూ ఉండేవాడిని. ప్రేక్షకులను అలరిస్తుందా? అని అనుకునేవాడిని. కానీ, క్రిష్ టీజర్ విడుదల చేసి వాటిని పటాపంచలు చేశారని అన్నారు. ఆస్కార్ విన్నర్ ఎం.ఎం.కీరవాణి లేకపోతే, 'హరి హర వీరమల్లు' మూవీ లేదు. మేమెంత బాగా చేసినా, దానిని ముందుకు తీసుకెళ్లే నేపథ్య సంగీతం, పాటలు బాగోలేకపోతే మూవీ ఆకట్టు-కోదు. అకాడమీ అవార్డు విన్నర్ మనతో కలిసి ప్రచారం చేస్తున్నారంటే అది మన అదృష్టం. 'నాటు- నాటు-' యావత్ ప్రపంచాన్ని ఆకర్షించిందంటే, అందరి హీరోల్లాగే తన మూవీకి టికెట్ రేట్లు- పెంచుకునేందుకు అవకాశం ఇచ్చిన ఏపీ సీఎం చంద్రబాబు, ఈ మూవీ విజయం సాధించాలని పోస్ట్ చేసిన మంత్రి నారా లోకేశ్‌కు పవన్‌కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

# అరాచక పాలన

.. వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సెంట్రల్ జైల్లో ఉన్న తన కుమారుడు మిథున్ రెడ్డిని ఇవాళ వైసీపీ నేతలతో కలిసి పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా... గత టీడీపీ హయాంలో భారీ లిక్కర్ స్కాం జరిగిందని, ఇవాళ కూటమి సర్కార్ లోనూ దానికి మించి మద్యం అవినీతి జరుగుతోందని పెద్దిరెడ్డి ఆరోపించారు. ఈ ఏడాది కాలంలోనే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం.. రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ గా మార్చిందని.. నిత్యం అవినీతి సొమ్ముతో జేబులు నింపుకోవడంలోనే చంద్రబాబు నిమగ్నమయ్యారని అన్నారు. ఈ క్రమంలో దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాంకు చంద్రబాబు ప్రభుత్వం తెరతీసిందని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. ఈ క్రమంలో... ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం అక్కడ ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాలను తీసేసి, ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిందని.. అయితే వైసీపీ హయంలో ఏపీలో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న మద్యం దుకాణాలను తీసుకుని, ప్రభుత్వమే వాటిని నిర్వహించిందని పెద్దిరెడ్డి గుర్తుచేశారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఏ డిస్టిలరీలకు కొత్తగా అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. దీనికి పూర్తి విరుద్ధంగా చంద్రబాబు సర్కార్ మాత్రం... ప్రభుత్వ ఆధీనంలో ఉన్న లిక్కర్ దుకాణాలను తీసేసి, ప్రైవేటు వారికి అప్పగించారని.. మద్యం రేట్లు ఎమ్మార్పీని ఉల్లంఘించి అధిక రేట్లకు విక్రయిస్తున్నారని.. ఏపీలో మద్యం డోర్ డెలివరీ అవుతుందని.. ప్రతి గ్రామం, వార్డుల్లో బెల్ట్ షాప్ లు నడుస్తున్నాయని పెద్దిరెడ్డి విమర్శించారు. వాస్తవానికి 2014-19 టీడీపీ పాలనలో ఆఖరి సంవత్సరంలో వచ్చిన ఏడాది మద్యం ఆదాయం కేవలం రూ.17వేల కోట్లు మాత్రమేనని చెప్పిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి... తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ హయాంలో ఆఖరి ఏడాది వచ్చిన మద్యం ఆదాయం రూ.25 వేల కోట్లు అని తెలిపారు. పైగా మద్యం అమ్మకాలు కూడా గణనీయంగా తగ్గాయని తెలిపారు. ఇక... గతంలో మద్యాన్ని నియంత్రించేందుకు వైసీపీ ప్రభుత్వం పనిచేస్తే.. చంద్రబాబు మాత్రం మద్యాన్ని అడ్డు పెట్టుకుని తన అవినీతి దాహం తీర్చుకునే ప్రయత్నం ప్రారంభించాడని అన్నారు. ఈ సందర్భంగా తనపై ప్రభుత్వం పెడుతున్న తప్పుడు కేసులకు భయపడేది లేదని పెద్దిరెడ్డి స్పష్టం చేశారు.

# సిఐటియు మండల మహాసభలను జయప్రదం చేయండి

## -సిఐటియు జిల్లా నాయకులు జి శ్రీధర్



**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 23, (రిపబ్లిక్ న్యూస్)** బుధవారం ఓర్వకల్లు మండలంలోని ప్రజాసంఘాల ఆఫీసులో సిఐటియు మండల అధ్యక్షులు ఎస్ షాజహాన్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు జి శ్రీధర్ మండల నాయకులు వి సుధాకర్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ కి సంతాపం ప్రకటించడం జరిగింది, ఆదివారం 27 తారీకు జరగబోయే మండల మహాసభలను విజయవంతం చేయాలని అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరం అయిపోయిన అంగనవాడి టీచర్ల సమస్య అలాగే వీఆర్ఏల వేతనం గురించి టిఎడిఎ గురించి ఆటో కార్మికుల సంక్షేకం బోర్డు గురించి స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలు ఇంతవరకు గుర్తుకు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, మంత్రి నారా లోకేష్ యువళం పాదయాత్ర సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ కు తెలంగాణ ప్రభుత్వం కంటే ఆనందంగా వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చారు, అలాగే అలాగే ఆశవర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని వారు చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు ధనుంజయ, నాగభూషణం, రాజు, మద్దయ్య, మల్లీ, గిడ్డయ్య, రవి తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం పై అవగాహన




**కర్నూలు, ప్రతినిధి జూలై 23 (రిపబ్లిక్ న్యూస్? )**
జిల్లా సహకార అధికారి, కర్నూలు వారి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సు జిల్లా సహకార అధికారి శ్రీ జి.వెంకటకృష్ణ ఆధ్వర్యంలో 23.7.2025 వ తేదీన జరిగినది. అందులో సహకార శాఖ విశ్రాంత అధికారులు జి. గోపీ కృష్ణ, మరియు బి. మల్లికార్జున గౌడ్ మొదటి అప్పీలేట్ అధికారులు, పౌర సమాచార అధికారులు, సహాయ పౌర సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టం 2005 పై పూర్తి అవగాహన కల్పించారు.

# విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఎస్వీ మోహన్ రెడ్డి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 23)**అక్రమ అరెస్టులు కేసులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్యాడర్ను భయపెట్టి పనిలో కూటమి ప్రభుత్వం నిమిఘనమైందని ప్రజా పరిపాలన గాలికి వదిలేసిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి అన్నారు బుధవారం కర్నూలు నియోజకవర్గం లో 13 నుంచి 25 వార్డులు వరకు విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై రాష్ట్ర ప్రజలలో పూర్తిస్థాయిలో వ్యతిరేకత వచ్చిందన్నారు చెప్పింది ఒకటి చేసింది మరొకటి అని ప్రజలు మరోసారి టిడిపిని నమ్మి మోసపోయారన్నారు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని కానీ ఆరు హామీలు పూర్తి చేసినట్టు ముఖ్యమంత్రి చెబుతుండడం విడ్డూరంగా ఉందన్నారు రైతులు ఉద్యోగులు నిరుద్యోగులు విద్యార్థులు మహిళలు కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజలు మరోసారి మోసం చేశారన్నారు ఇదే విషయంలో ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలన్నారు అదేవిధంగా వైయస్ జగన్ ఐదేళ్ల పాలనపై మరోసారి ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలని ప్రజలకు అవగాహన ఉన్న గుర్తు చేయాలన్నారు కూటమి ప్రభుత్వం ఎక్కువ రోజులు అధికారంలో ఉండలేదని రాబోయేది వైసీపీ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా ఆయన తెలిపారు బాబు మోసాలను పూర్తిస్థాయిలో ప్రజలకు వివరించాలని వచ్చే స్థానిక కార్పొరేషన్ మున్సిపల్ లోకల్ ఎన్నికల్లో వైసీపీ సత్తా చాటుతుందని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నగర కార్పొరేటర్లు అనుబంధ సంస్థ అధ్యక్షులు వార్డు లీడర్లు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మహిళలు మరియు ఎస్వీ యూత్ పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాద బాధితుడికి

# రూ. 50 వేల సాయం

## బెస్తరపల్లి జీకే కృష్ణ మూర్తి



**అనంతపురం క్రైమ్, జులై 23 (రిపబ్లిక్ న్యూస్) :**రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి చికిత్స కోసం తక్షణ సాయంగా రూ. 50 వేల రూపాయలను బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి అందజేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కంబదూరు మండలం రాంపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ గ్రీవెన్స్ విభాగ మండల అధ్యక్షుడు చింతకాయల చిరంజీవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని అనంతపురం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చేర్పించారు. సమాచారం తెలుసుకున్న బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి బుధవారం పార్టీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ జయం పణింద్ర, అండేపల్లిబాబు రెడ్డి, కుందుర్పి సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లతో కలసి చిరంజీవిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య స్థితిగతులపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అవసరమైతే మరింత సాయం అందిస్తానని తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకి తన వంతు రూ. 50 వేల రూపాయల తక్షణ సాయం అందించారు. ప్రమాద బాధితుడికి సాయమందించిన జీకే కృష్ణ మూర్తి తో పాటు రాంపురం సర్పంచ్ చెన్నప్ప, రాంపురం ఎంపిటిసి మరెన్న, ఎస్సి సెల్ ముత్యాలప్ప, మల్లన్న తదితరులు ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతున్న

# 'ఆపరేషన్ క్యాంపస్ సేఫ్ జోన్ స్పెషల్ డ్రైవ్







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 23)**
నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంస్థల వద్ద పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న 1,441 షాపుల యజమానుల పై. కోట్పా ప్రకారం కేసులు నమోదు చేసి రూ. 2 లక్షల 24 వేల 3 వందల 10 రూపాయల జరిమానా విద్యాసంస్థల వద్ద 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తుల అమ్మకం నిషేధం.సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద 100 గజాల దూరంలో సిగరెట్ మరియు పొగాకు సంబంధిత ఉత్పత్తులు విక్రయించడం నిషేధించడమైనదని, ఆపరేషన్ క్యాంపస్ సేఫ్ జోన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ సంధర్భంగా బుధవారం పోలీసు అధికారులు తమ పరిధులలోని ఆయా పాఠశాలు, కళాశాల, విద్యా సంస్థలను సందర్శించి 100 గజాలలోపు టీ షాపులు, పాన్ షాపులు, కిరాణం షాపులలో సిగరెట్లు, కైనీ, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మడం నిషేధమని షాప్ నిర్వహకులకు తెలిపారు.
(జూలై 8 నుండి జూలై 19 వరకు) జిల్లాలోని కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలోని ఆయా పోలీసుస్టేషన్ ల పరిధిలలోని విద్యాసంస్థల వద్ద తనిఖీలు చేపట్టారు.నిబంధనలకు విరుద్ధంగా పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న 1,441 షాపుల యజమానుల పై కోట్పా యాక్టు ప్రకారం కేసులు నమోదు చేశారు. రూ. 2 లక్షల 24 వేల 3 వందల 10 రూపాయల జరిమానా (సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం) విధించారు. సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి ఉద్దేశించిన కార్యక్రమమని పోలీసు అధికారులు తెలిపారు. యువత భవిష్యత్ ని కాపాడేందుకు ఈ తరహా నిషేధిత పదార్థాల వినియోగాన్ని నిరోధించాల్సిన అవసరం ఉందని పోలీసు అధికారులు తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించి యువతను పాడు చేసే మత్తు పదార్థాలు , అక్రమంగా పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు కలిగి ఉండి విక్రయాలు జరిపినా కోట్పా చట్టం ప్రకారం ఆ షాపులను సీజ్ చేసి , ఆ షాపు యజమానుల పై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఈ చలాన్ పేరుతో వస్తున్న నకిలీ ఏపీకే ఫైల్స్ తో జాగ్రత్తగా ఉండండి

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 23)**
ఈ చలాన్ పేరుతో వచ్చే లింక్స్ తొందరపడి క్లిక్ చేయకండి.నకిలి ఎపికె ఫైల్స్ ను క్లిక్ చేస్తే సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతారు. మీ ఖాతాల్లోని డబ్బులు దోచేస్తారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్
ఈ చలాన్ పేరుతో వచ్చే సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ చలాన్ పేరుతో వచ్చే లింక్స్ తొందరపడి క్లిక్ చేయొద్దని సూచించారు.వివిధ సామాజిక మాధ్యమాల్లో ఆర్టీవో ట్రాఫిక్ చలానా ఏపీకే అనే పేరుతో వైరల్ అవుతోందన్నారు. ఈ లింక్‌ను క్లిక్ చేసి డౌన్‌లోడ్ చేసుకునే వారి ఫోన్‌లో రహస్య సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు చోరీ చేసే ప్రమాదం ఉందన్నారు. ఇదివరకు పిఎం కిసాన్ యోజన, ఎస్బీఐ క్రెడిట్ కార్డులు, రివార్డులు, కెవైసి అప్డేట్ పేర్లతో సైబర్ మోసాలకు పాల్పడే నేరగాళు నూతన ఎత్తుగడకు పథకం వేసి ట్రాఫిక్ చలానా పేరుతో ప్రజల బ్యాంకు ఖాతాలలోని డబ్బులను లూటీ చేసేందుకు సిద్ధమయ్యారని గుర్తించుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు.

**ఈ చలాన్ పేరున నేరం ఇలా**

ముందుగా ఏపీకే ఫైల్ ను పంపుతారు. నమ్మదగిన వాట్సాప్ గ్రూపులలో షేర్ చేస్తారు. ఆ గ్రూపులో ఉన్న సభ్యులు దానిని నమ్మి ఆలోచించకుండా ఏపీకే ఫైల్ ను క్లిక్ చేసి ఇన్స్టాల్ చేస్తారు. వెంటనే. మీ అనుమతి లేకుండా క్రెడిట్ కార్డు నుంచి ఆన్లైన్లో కొనుగోళ్లు జరిగినట్లు మెసేజ్లు వస్తాయి.ఏపీకే ఫైల్ ను మీరు ఇన్స్టాల్ చేస్తే అది మీ ఎస్ఎంఎస్ లను యాక్సెస్ చేయగలదు(ఓటిపి లను తెలుసుకోవచ్చు). మీ బ్యాంక్ అకౌంట్, క్రెడిట్ కార్డు వివరాలను తెలుసుకోవచ్చు. మీ ఫోన్ను ఓ రిమోట్ మాదిరి సైబర్ నేరగాళ్లు నియంత్రించగలరు.గుర్తు తెలియని, అనధికార లింక్లను క్లిక్ చేయకండి. ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేయకండి. వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేస్తే వచ్చే మెసేజ్లను గుడ్డిగా నమ్మకండి. నేరగాళ్లు వాటిని అధికారికంగా ఉన్నట్లే మాయ చేసి వాటిని అలా పెడతారు. యాప్స్ ను ఎల్లప్పుడు గూగుల్ ప్లే స్టోర్ నుంచే డౌన్లోడ్ చేయండి. ఓటిపి అలర్ట్స్ ను ఎనేబుల్ చేసుకోండి. ఏవైనా మీ అనుమతి లేకుండా లావాదేవీలు జరిగినట్లు అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే కార్డును బ్లాక్ చేయండి.
సైబర్ నేరాల పట్ల ఫిర్యాదు చేయడానికి వెంటనే 1930 కి కాల్ చేయాలని లేదా **www.cybercrime.gov.in** ద్వారా తెలియజేయాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి చర్యలు

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**శ్రీ సత్యసాయి క్రైమ్ ,జూలై 23 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలు, రవాణాను అరికట్టడానికి జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో మాదకద్రవ్యాల నివారణ, అక్రమ రవాణా నిరోధంపై జిల్లా ఎస్పీ రత్న, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ ... మాదకద్రవ్యాల మూల సరఫరా రవాణాను అరికట్టేందుకు జిల్లాలో పటిష్టమైన నిఘా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, వర్కర్ లను లక్ష్యంగా చేసుకొని సరఫరా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మాదకద్రవ్యాల విక్రయాలను జరిగే చోట గట్టి నిఘా ఉంచాలన్నారు. జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం ఈగల్ అనే సంస్థను ప్రారంభించడం జరిగిందన్నారు. గంజాయి నేరస్తులపై పిట్ ఎన్ డి పి ఎస్ యాక్ట్ 1988 క్రింద డిటెన్షన్ చేయబడుతుందన్నారు. డ్రగ్స్ ద్వారా సంపాదించిన ఆస్తులను ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ చేసి జప్తు చేయాలని తెలియజేశారు. విద్యా సంస్థలకు 100 మీటర్ల పరిధిలో ఎటువంటి పొగాకు ఉత్పత్తులను అమ్మ రాదని, అలా అమ్మిన ఎడల సి ఓ టి పి ఏ యాక్టు కింద చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి విద్యా సంస్థలలో ఈగల్ క్లబ్స్ త్వరగా ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని, జిల్లా ఒకేషనల్ ఆఫీసర్ లను ఆదేశించారు. రైల్లలోనూ నిరంతరం జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్, లోకల్ పోలీస్, ఈగల్ సెల్ సభ్యులు జాయింట్ ఆపరేషన్స్ చేయడం ద్వారా ప్రజలకు భద్రతపై హామీ ఇచ్చారు. జిల్లాలో ఈగల్ సెల్ సభ్యులు చురుకుగా ఉన్నారని ప్రజలలో డ్రగ్స్ జోలికి వెళ్లకుండా చేయాలని, డ్రగ్స్ మహమ్మరి బారినపడి జీవితం నాశనం చేసుకోకూడదని తెలిపారు. ప్రభుత్వం ' డ్రగ్స్ వద్దు బ్రో ' అని నినాదం ఇచ్చిందన్నారు.అక్రమ డ్రగ్స్ వాడకం, రవాణాపై సమాచారం కోసం ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్: 1972 ఉందని సమాచారం తెలుపాలని, తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.స్వచ్ఛంద సంస్థల సహకారంతో మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాల గురించి పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రతి మెడికల్ షాప్ నందు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎన్ ఆర్ ఎక్స్ టాబ్లెట్స్ విక్రయించరాదన్నారు. పట్టణానికి దూరంలో పాడుబడిన భవనాలను గుర్తించి నిఘా ఉంచాలన్నారు. జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఈగల్ టీమ్స్ ద్వారా మాదకద్రవ్యాల నిరోధం, వాడకంపై ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్టల్ నందు డ్రగ్స్ వినియోగం జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. స్కూల్, కాలేజీ, హాస్టల్స్, దాబాలలో, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల్లో బోర్డులు ... మత్తు పదార్థాల నివారించే పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,ధర్మవరం ఆర్డిఓ మహేష్, జిల్లా పంచాయతీ అధికారి సమత, ఐ సి డి ఎస్ పి డి శ్రీదేవి, పోలీస్ అధికారులు, జిల్లా ఈగల్ సెల్ ఆర్ఎస్ఐ శ్రీహరి అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీల స్మశాన వాటికలకు భూమిని కేటాయించాలని, దళిత కాలనీలను అభివృద్ధి చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి డోల.బాల వీరాంజనేయ స్వామికి

# వినతి పత్రం సమర్పించిన అధ్యక్షుడు ఎనముల.రాజకుమార్

**పాములపాడు జూలై 23 రిపబ్లిక్ న్యూస్:-**
నంద్యాల జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల.బాల వీరాంజనేయ స్వామి కి ఎస్సీలకు స్మశానవాటికలకు భూమిని కేటాయించాలని, స్మశాన బ్యాగరీ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు భారీగా కేటాయించి, రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఉన్న దళిత కాలనీలను అభివృద్ధి చేయాలని కోరుతూ ఏపీ స్మశాన కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు %ఉ% ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు ఏనముల.రాజ కుమార్, ప్రజాసంఘాల నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన మినిస్టర్ కి అధ్యక్షులు ఎనముల. రాజకుమార్ ధన్యవాదాలు తెలిపారు. త్వరలో విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్



కళ్యాణ్, రాష్ట్ర మంత్రులను కలిసి మా సమస్యలను పరిష్కరించాలని కోరడం జరుగుతుందన్నారు.
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల జీవో ఇచ్చిన కూడా ఎస్సీలకు స్మశాన స్థలాలు కేటాయించకపోవడం బాధాకరం అన్నారు. గవర్నమెంట్ భూమి లేని చోటా, భూమిని కొనీ ఇవ్వాలని ఆర్డీవోలకు, తహసిల్దార్లకు వినతి పత్రాలు ఇచ్చినా కూడా పట్టించుకోవడంలేదని ఏపీ స్మశాన కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏనముల.రాజ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి తో పాటు, రాష్ట్ర న్యాయ %ఉ% మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ.ఫరూక్, సీనియర్ రాజకీయ నాయకుడు సి.అశోక రత్నం, ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు-గోన.నాగరాజు, మాల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాసారపు.వెంకటేష్, మాల మహానాడు నాయకులు పాల్గొనడం జరిగింది.

# మహిళలు, ఆడపిల్లల భద్రత ప్రధాన లక్ష్యం

## రాష్ట్ర మహిళా కమిషన్ డాక్టర్ రాయపాటి శైలజ

**అనంతపురం బ్యూరో, జూలై 23 (రిపబ్లిక్ న్యూస్) :** రాష్ట్రంలోని మహిళలు, ఆడపిల్లల భద్రత మహిళా కమిషన్ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ తెలిపారు. బుధవారం నగరంలోని ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాలలో జిల్లా మహిళా శిశు ,సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళల సంక్షేమం, భద్రత , సాధికారతపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. రాయపాటి శైలజ పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి, సదస్సులో భాగంగా మహిళా భద్రత పై ఏర్పాటుచేసిన సంతకాల సేకరణ ఫ్లెక్సీ పై సంతకం చేశారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళల హక్కులు కాపాడడానికి, మహిళల రక్షణ సంక్షేమానికి మహిళలపై వివిధ రకాల హింస, దారుణాలను నివారించడానికి ప్రభుత్వం ద్వారా మహిళా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి మహిళల చట్టాలపై సంపూర్ణ అవగాహన ఎంతో ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలు ,కళాశాలలోని విద్యార్థినీలు కూడా ఇప్పటినుండే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక చట్టాలతో పాటు మహిళల రక్షణ,భద్రత , సాధికారతలపై చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం ఎక్కడైనా ఏదైనా ఒక ఘటన జరిగినప్పుడే కాకుండా వాటిని ముందస్తుగా నివారించడానికి చర్యలు తీసుకోవడం ప్రధానమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళా భద్రతకు కట్టుబడి ఉందన్నారు. రాయలసీమ ప్రాంతంలో బాల్య వివాహాలు , గృహహింస, మహిళ ఉద్యోగుల వేధింపులు, మైనర్ బాలికలపై వేధింపులు తదితర ఫిర్యాదులు వస్తున్నందున క్షేత్రస్థాయిలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వాటన్నింటిని నివారించడానికి కమిషన్ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాలేజీలో చదువుతున్న అమ్మాయిలు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. అలాగే ఏదైనా సమస్య ఎదురైతే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. యువతులు ఎక్కువగా మోసపూరిత మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ప్రభావితులై సమస్యలను తెచ్చుకోవద్దని సూచించారు. తమ భవిష్యత్తును నష్టపోకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుటకు కృషి చేయాలని తెలిపారు. బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఎవరైనా వెంటబడి వేధిస్తే భయపడకుండా హెల్ప్ లైన్ నెంబర్లకు ధైర్యంగా ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. వన్ స్టాప్ సెంటర్ , పోష్ యాక్ట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జరిగిన విషయాలను తల్లిదండ్రులకు , సదస్సుకు హాజరు కాని సహచర విద్యార్థినిలకు తెలియజేయాలని చైర్ పర్సన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు సంబంధించి చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మహిళలు పిల్లలు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించడంలో భాగంగా కమిషన్ జిల్లాల పర్యటన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా చేపట్టిన కార్యక్రమాల స్టాల్ ను సందర్శించారు. గృహహింస చట్టంపై






రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం చైర్ పర్సన్ మీడియాతో మాట్లాడుతూ .. మహిళల రక్షణ, భద్రత, సాధికారతపై క్షేత్రస్థాయిలో అన్ని జిల్లాల్లో మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా తిరిగి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమ, అభివృద్ధి, భద్రత కొరకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. సినిమాల ప్రభావం కూడా నేటి యువతపై అమ్మాయిలపై ఎంతగానో ఉందని ఆ ప్రభావాన్ని దూరం చేయాలని సంకల్పంతో ఇలాంటి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరి ముఖ్యంగా ఫేస్ బుక్, ట్విట్టర్ సోషల్ మీడియా వేదికగా పరిచయాల ద్వారా పలువురు మోసపో తున్నందున అలాంటి మహిళలు అప్రమత్తంగా ఉండాలని వారిని చైతన్య పరిచే విధంగా మహిళా చట్టాల పై విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో బాల్యవివాహాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టేలా ఆదేశించినట్లు తెలిపారు. అలాగే పలు అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అమ్మాయిలు విద్యపై దృష్టి పెట్టాలని, పెద్దల సూచనలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు.తొందరపాటు నిర్ణయాలు తీసుకొని తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకోవద్దని సూచించారు. గృహ హింస అనేది ఒక సామాజిక రుగ్మత అని అన్నారు. చదువుకున్న వారు కూడా గృహ హింసకు పాల్పడడం దురదృష్టకరం విచారకరమైన అంశమని అన్నారు. దీనిపై వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి చట్ట నిబంధనల మేరకు చర్యలు పటిష్టంగా చేపడతామన్నారు.- ఉద్యోగులు పని చేస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ ప్రాంతాల్లో, పాఠశాల, కళాశాలలలో అంతర్గత సెక్సువల్ హెరాస్మెంట్ ప్రివెన్షన్ కమిటీలు ఏర్పాటు కావాలని,సదరు అంశాలపై సంబంధిత అధికారులు వారికి అవగాహన కల్పించాలని సూచించారు.అమ్మాయిలు, మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా ముందుగా నిరోధించేందుకు మహిళా కమిషన్ ద్వారా ప్రభుత్వ సహకారంతో పలు కార్యక్రమాలతో పాటు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శక్తి యాప్ ను ప్రతి అమ్మాయి, మహిళ వారి మొబైల్ నందు తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోవాలని, ఆపద సమయంలో శక్తి యాప్ మహిళలకు గొప్ప ఆపన్న హస్తంగా సహకరిస్తుందని తెలిపారు. సమాజంలో ఆడ, మగ అనే తేడా లేకుండా పరస్పరం గౌరవించుకోవాలని తెలిపారు.జీవించే హక్కు ఆడ మగ వారికి ఇద్దరికీ సమానంగా ఉంటుందని భావించాలన్నారు. అనంతరం పలువురు మహిళల నుండి వివిధ సమస్యలతో కూడిన అర్జీలను మహిళాకమిషన్ చైర్ పర్సన్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు,జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నాగమణి, డి ఎం హెచ్ ఓ డా. ఈ.బి.దేవి , మాజీ నగర మేయర్ స్వరూప, దిశా పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు ,నోడల్ అధికారి వనజాక్షి, సిడిపివోలు శ్రీదేవి అనురాధ , భారతి, డివిసి ఉమా నర్మద , మానవ హక్కుల సంఘం ప్రతినిధి మధుసూదన్ శర్మ తాసిల్దార్ హరిప్రసాద్ , పలువురు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు వంద రోజుల్లోనే పూర్తి

- పెరగనున్న కాలువ నీటి ప్రవాహం సామర్థ్యం
- జిల్లాలో మొదటి ఫేజ్ ప్యాకేజీ-2 పనులు పూర్తి
- ఫలించిన మంత్రి పయ్యావుల కేశవ్ కృషి
- మూడు పంపుల ద్వారా 850 క్యూసెక్కుల నీరు విడుదల
- కృష్ణా జలాలకు జలహారతి ఇచ్చిన రైతులు, నాయకులు, అధికారులు











**అనంతపురం, ఉరవకొండ జులై 23 (రిపబ్లిక్ న్యూస్ ) :** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అనుకున్నది సాధించి చూపించారు. తాము అధికారంలోకి వస్తే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను చేపడతామని మాట ఇచ్చి .. చెప్పినట్టుగానే అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే కాలువ వెడల్పు పనులను మొదలుపెట్టించారు. ఆ తర్వాత పనులను ఈ సీజన్ లోనే ఎన్నడూలేని విధంగా కేవలం 100 రోజుల్లోనే పూర్తి చేస్తామని చెప్పి.. ఇరిగేషన్, రెవెన్యూ, ఏపిఎస్ఈబి, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ వాయువేగంతో పనులు పూర్తి చేసేలా మంత్రి పయ్యావుల కేశవ్ అనునిత్యం దృష్టి సారించారు. ఇప్పటికే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు దాదాపుగా పూర్తి అయ్యాయి. ఈ సీజన్లో కాలువలో నీరు ప్రవహించే సమయానికల్లా మేజర్ పనులను పూర్తి చేయడంతో నీరుపారేందుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పోయింది. ఈ సీజన్ లోనే కాలువలో 3,450 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతామని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించగా, అందుకు అనుగుణంగా హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు కూడా కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుని వేగవంతంగా వెడల్పు పనులను పూర్తి చేశారు. గతంలో హెచ్ఎన్ఎస్-ఎస్ కాలువలో 1,300 నుంచి 1,400 క్యూసెక్కుల వరకు నీరు ప్రవహిస్తుండగా, వెడల్పు పనులు పూర్తి కావడంతో 3,200 నుంచి 3,450 క్యూసెక్కుల నీరు కాలువలో ప్రవహించే అవకాశం ఉందని హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్ తెలిపారు. మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను కేవలం వంద రోజుల్లోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుని, జిల్లాలో మొదటి ఫేజ్ ప్యాకేజీ-2 పనులు పూర్తి పనులను పూర్తి చేయడం జరిగిందని ఎస్ఈ తెలిపారు. వీటితోపాటు తూములు ద్వారా చెరువులకు నీరు ఇవ్వడానికి కూడా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈనెల 17వతేదీన నంద్యాల జిల్లా మాల్యాల పంపుహౌస్ వద్ద కృష్ణా నీటి ఎత్తిపోతలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా నీరు అనంతపురం జిల్లా సరిహద్దుల్లోకి మంగళవారం చేరగా, అదేరోజు సాయంత్రం ఉరవకొండ నియోజకవర్గంలోని ఛాయపురం గ్రామం వద్ద నీరు నియోజకవర్గంలోకి ప్రవేశించడం జరిగింది. వజ్రకరూరు మండలంలోని ఛాయాపురం గ్రామం వద్దనున్న హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువలో వెడల్పు పనులను ఈ ఏడాది మే 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశీలించి ఈ సీజన్ లోనే వంద రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాలకు అనుగుణంగా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి సారించి పనులపై నిత్యం తాను ఎక్కడ ఉన్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులపై సమీక్ష నిర్వహిస్తూ నీరు వచ్చేలోపే పనులు పూర్తి చేయాలని అధికారులతో, సంబంధిత కాంట్రాక్టర్లతో పనులు చేయించారు. జూలై నెలలోనే వర్షాలు వచ్చే సమయానికల్లా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను పూర్తి చేయడంపై అధికారులు కూడా దృష్టి సారించి జిల్లాలో మొదటి ఫేజ్ ప్యాకేజీ-2 పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయించారు. దీంతో కాలువలో నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా పోయాయి. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పిన మాట నిలబెట్టుకున్నారని ఉరవకొండ నియోజకవర్గ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.బుధవారం వజ్రకరూరు మండలం రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి మూడు మోటార్ల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు నీటిని ఎత్తిపోతల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు, నాయకులు స్విచ్ ఆన్ చేసి 850 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అక్కడినుంచి ఉరవకొండ నియోజకవర్గం ద్వారా జీడిపల్లి జలాశయానికి చేరుకోనున్నాయి. జీడిపల్లి జలాశయం వద్ద 216.300 కిలోమీటర్ వద్ద ఇన్ఫాల్ రెగ్యులేటర్ వద్ద గురువారం నీటికి జలహారతి నిర్వహించడం జరుగుతుందని హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ తెలిపారు.

# 20వ డివిజన్ లో పదేళ్ల సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు

- డ్రైనేజీ సమస్య గురించి పట్టించుకోని వైసీపీ నాయకులు
- ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో నూతన కాలువ నిర్మాణం
- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు, టీడీపీ నాయకులు




**అనంతపురం కార్పోరేషన్, జులై 23 ( రిపబ్లిక్ న్యూస్ ) :**నగరంలోని 20వ డివిజన్ లో పదేళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. డివిజన్ లోని పెద్దమ్మ గుడి బోయ వీధిలో గత కొన్నేళ్లుగా డ్రైనేజీ, రోడ్డు సమస్య ఉంది. చిన్నపాటి వర్షం వచ్చినా లేదా నీరు ఎక్కువగా వచ్చినా రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుండేది. దీనిపై వైసీపీ నాయకులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదు. ఇటీవల ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృష్టికి ఈ సమస్యను స్థానిక టీడీపీ నాయకులు షరీన, ఇమ్రాన్ లు తీసుకెళ్లారు. దీంతో వెంటనే నిధులు మంజూరు చేయించారు. నాలుగు రోజుల క్రితం మంత్రి నారాయణ చేతుల మీదుగా నగరంలోని పలు డ్రైనేజీలు, రోడ్లకు భూమి పూజ చేశారు. తాజాగా ఇందుకు సంబంధించిన పనులు కాలనీలో ప్రారంభమయ్యాయి. దీనిపై స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. పదేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపారని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమస్య ఉందని చెప్పిన వెంటనే పరిష్కారం చూపించే నాయకుడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అని స్థానిక టీడీపీ నాయకులు కొనియాడారు. ఈ పనులను మాజీ కో ఆప్షన్ సభ్యురాలు షరీన, 20వ డివిజన్ ఇంచార్జ్ ఇమ్రాన్ షైక్, టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ ప్రసాద్, డివిజన్ నాయకులు వేణు, ఖాజు, దాదాపీర్, అలీ తదితరులు పరిశీలించారు.

## మహిళా కమిషన్ చైర్ పర్సన్ ను కలిసిన వైసిపి నేతలు



**అనంతపురం క్రైమ్, జూలై 23 (రిపబ్లిక్ మీ ) :** అనంతపురం పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజను నగరంలోని సాయిబాబా నేషనల్ డిగ్రీ కళాశాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇటీవల సామూహిక అత్యాచారానికి గురైన దళిత బాలిక, హత్యకు గురైన గిరిజన విద్యార్థిని కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దళితులు, గిరిజన మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయన్నారు. దళిత, గిరిజన మహిళలపై దాడులు అధికమయ్యాయని తెలిపారు. నగరంలోని రామకృష్ణ కాలనీకి చెందిన గిరిజన విద్యార్థిని తన్మయిని అత్యంత కిరాతకంగా హత్య చేశారని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో 9వ తరగతి చదువుతున్న దళిత మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన వారు సామూహిక లైంగిక దాడి చేశారని, ఇటీవల సదరు బాలిక మగబిడ్డకు జన్మనిచ్చిందని తెలిపారు. ఈ ఘటనలను గతంలోనే జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తరఫున న్యాయం చేయాలని కోరారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ చేసి నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూడాలని కోరారు. అదేవిధంగా బాధిత కుటుంబాలకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాల మేరకు అందాల్సిన ఎక్స్‌గ్రేషియా అందించాలని తెలిపారు. హత్యకు గురైన తన్మయి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వ్యవసాయ భూమి మంజూరు చేసి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. స్పందించిన రాయపాటి శైలజ బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే చిరంజీవి, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు నాయక్, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు సాకే చంద్రలేఖ, ఎస్టీ సెల్ నగర కార్యదర్శి మణికంఠ, ఎస్సీ సెల్ నేత సంఘమేష్, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజలి, పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి హాజర, మహిళా నాయకురాలు తలారి ఉష, రాధా యాదవ్, భారతి, లీలా తదితరులు పాల్గొన్నారు.

# హాకింగ్స్ స్కూల్ విద్యార్థికి సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో స్టేట్ 3వ ర్యాంక్




**కుప్పం ( రిపబ్లిక్ న్యూస్) జూలై 23** స్థానిక హాకింగ్స్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సాయి చరణ్ సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ హఫీజ్ పేర్కొన్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో విజేత సాయి చరణ్ ను, అతని తల్లిదండ్రులను సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ హఫీజ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చిన్నతనం నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని, ఆ లక్ష్యాలను సాధించే దిశగా బాల్యం నుండే పునాదులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎప్పటి పనులు అప్పుడే పూర్తి చేయాలని, ఏ పనిని వాయిదా వేయకూడదని నిరంతరం లక్ష్యసాధనలో నిమగ్నులు కావాలని హితువు పలికారు. రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన సాయి చరణ్ ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు. హాకింగ్స్ పాఠశాలలో బోధించే సీబీఎస్ఈ సిలబస్ వలన తమ కుమారుడు శిక్షణ లేకుండానే రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంక్ సాధించడానికి తోడ్పడిందని, పాఠశాలలో ఉండే క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన పోటీ వాతావరణం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, పాఠశాల యాజమాన్య సభ్యుల సహకారం తమ కుమారుడు ఇవాళ విజేతగా నిలవడానికి కారణమయ్యాయని సాయి చరణ్ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులందరూ విజేతగా నిలిచిన సాయిచరణ్ ను ఆదర్శంగా తీసుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ షబ్బీర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అరుణాసింగ్ చౌహాన్, బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య పరీక్షలు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 23 (రిపబ్లిక్ న్యూస్)**



కళ్ళజోళ్ళు అందజేత మండలంలోని లింగాలపాడు పెద్దవరం జిల్లా పరిషత్ హై స్కూల్లోని విద్యార్థులకు మంగళవారం నందిగామ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు సుమారు 340 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అందులో 21 మందికి లోపాలు ఉన్నట్లు గుర్తించి, ఉచితంగా కళ్ళజోళ్ళు అందించినట్లు నందిగామ లయన్స్ క్లబ్ మాలెంపాటి ప్రసాద్ పేర్కొన్నారు. లైన్స్ క్లబ్ డాక్టర్ వై జగన్మోహన్రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కంటి పరీక్షలు నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు మాలెంపాటి ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు వాళ్ల రాంబాబు ఎన్ శ్రీనివాస్ ప్రసాద్ కార్యదర్శి చెరుకుమల్లి శ్రీనివాసరావు లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ మహా పురుషులు బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్ ఆజాద్

**బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్ ఆజాద్ లకు మాజీ మంత్రి దేవినేని ఉమా నివాళులు**





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 23 (రిపబ్లిక్ న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధులైన లోకమాన్య బాలగంగాధర్ తిలక్ చంద్రశేఖర్ ఆజాద్ ల జయంతి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లాలోని గొల్లపూడిలో గల తెలుగుదేశం పార్టీ (టిడిపి) కార్యాలయంలో ఘనంగా నివాళులుఅర్పించారు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు. ఈ కార్యక్రమం లో పాల్గొని, ఈ ఇద్దరు మహనీయుల చిత్రపటాలకు పూలమా లలు వేసి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భం గా దేవినేని ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ, "బాలగం గాధర్ తిలక్ 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అనే నినాదంతో స్వాతంత్ర్య ఉద్యమంలో జాతీయ భావనను రగిలించా రు. అలాగే, చంద్ర శేఖర్ ఆజాద్ తన అపూర్వమైన ధైర్యంతో యువతకు స్ఫూర్తిగా నిలిచారు. వీరిద్దరూ భారత స్వాతంత్ర్య పోరాటంలో చిర స్థాయిగా నిలిచే సేవలు అందిం చారు. వారి ఆశయాలను ఈ రోజు మనం స్మరించుకోవాలి దేశ పురోగతి కోసం కృషి చేయాలి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ఉదయభాను వ్యక్తిగత కార్యదర్శి నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 23 (రిపబ్లిక్ న్యూస్)**



ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయ భాను వ్యక్తిగత కార్యదర్శి నాగులవంచ నాగరాజు జన్మదినం సందర్భంగా పట్టణ జనసేన పార్టీ నాయకులు నియోజకవర్గ కార్యాలయం నందు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ కౌన్సిలర్ కొలగాని రాము, కృష్ణాజిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి ఈముని కిషోర్, మైనార్టీ నాయకులు షేక్ సత్తార్, కాశీ కిషోర్, ఆవుల భవానీ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ శేషం ప్రసాద్, అంజనీ ప్రసాద్, పోలంపల్లి బాలకోటి, వెంకటాద్రి (బబ్లు), మోరే వినోద్, కమటాల సతీష్, పసుపులేటి శ్రీకాంత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# విలియంపేట గ్రీన్ సిటీలో అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 23 (రిపబ్లిక్ న్యూస్):** జగ్గయ్యపేట పట్టణంలోని విలియంపేట గ్రీన్ సిటీలో మల్లెల సాయి, రమణ దంపతుల మనవడు, మనవరాలు అన్నప్రాసన వేడుకలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్మనీష్ కుమార్ సిన్హాను కలిసిన శాసనసభ్యులు తాతయ్య

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 23 (రిపబ్లిక్ న్యూస్)**



జగ్గయ్యపేట నియోజకవర్గం లోని ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సంబంధిత సమస్యల పరిష్కారానికి శ్రమిస్తున్న స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజ గోపాల్ తాతయ్య ఈరోజు రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్ను భేటీ అయ్యారు. గతంలో రవాణా మంత్రిని కలిసి సమస్యలను వివరించిన తాతయ్య, ఈసారి ట్రాన్స్పోర్ట్ కమిషనర్కు వాహనాల ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసం జగ్గయ్యపేట నుండి విజయవాడ నున్న వరకూ వెళ్లాల్సిన అవసరం వల్ల వాహనదారులకు ఎదురవు తున్న ఇబ్బందులు వివరించా రు. డ్రైవర్ల జీతాలు, ఆయిల్ ఖర్చులు, సమయ నష్టంతో పాటు దీని వల్ల ప్రజలకు ఆర్థిక భారమైతుందని వివరించారు. ఈ అంశాన్ని గమనించిన కమిషనర్ స్పందిస్తూ, ఇది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రాజెక్టు అయినప్పటికీ సంబంధి త అధికారులతో చర్చించి త్వర లో జగ్గయ్యపేటలోనే ఫిట్నెస్ సర్టిఫికేట్ సెంటర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. అంత వరకూ తాత్కాలికంగా ట్రాక్టర్లు ఆటోలు కోసం జగ్గయ్యపేటలోనే ఫిట్నెస్ సర్టిఫికేట్ ప్రక్రియ పూర్తి చేయడానికి అనుమతులు ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంలో తాతయ్య స్పందిస్తూ, "ప్రజల ఇబ్బందులు గమనించి వెంటనే స్పందించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రజా సంక్షేమమే నా ప్రథమ లక్ష్యం" అని పేర్కొన్నారు.

# కంభంపాడు గ్రామంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం

**- రైతులకు, పిల్లలకు అవగాహన కల్పించిన ఆర్డిఒ కే. బాలకృష్ణ**





**ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి ప్రతినిధి, జులై 23 (రిపబ్లిక్ న్యూస్)** వత్సవాయి మండలంలోని కంభంపాడు గ్రామంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నందిగామ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కే. బాలకృష్ణ హాజరయ్యారు. ఉద్యాన పంటల సాగు ద్వారా అధిక దిగుబడి ఆదాయం సాధించవచ్చని ఆయన వివరించారు. వివిధ రకాల పంటల సాగు వల్ల నేల ఆరోగ్యం మెరుగవుతుందని, దీని వలన వ్యవసాయ భూముల ఉత్పాద కత పెరుగుతుందని తెలియ జేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలను రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధిహామీ పథకం ద్వారా పండ్ల మొక్కలు, పూల మొక్కల సాగు చేయడం వల్ల రైతులకు మద్దతు లభిస్తుందన్నారు. పశుపోషణ ద్వారా అదనపు ఆదాయాన్ని సంపాదించవచ్చని పేర్కొన్నారు. నానో యూరియా వాడకంతో ఎరువుల వినియోగాన్ని తగ్గించడంతోపాటు, అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. పిల్లలకు పొలం పనులపై అవగాహన కల్పిస్తూ, ప్రకృతి, పంటల పట్ల ప్రేమ, విలువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో %AD% అగ్రికల్చర్ జగ్గయ్యపేట, తహసీల్దార్ వత్సవాయి, ఎంపీడీఓ వత్సవాయి, హార్టికల్చర్ ఆఫీసర్ జగ్గయ్యపేట అగ్రికల్చర్ %AO% వత్సవాయి, %APO% వత్సవాయి, రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# స్ప్రీ ఆరోగ్య బీమా కార్మికుల జీవితాలకు మరింత ధీమా

**- కార్మికుల సామాజిక భద్రత లక్ష్యంగా బీమా కవరేజీ విస్తరణ**

**- కర్మాగారాలు, సంస్థలు సద్వినియోగం చేసుకోవాలి**

**- ఈఎస్ఐసీ ప్రాంతీయ డైరెక్టర్ ఎం.రామారావు**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 23 (రిపబ్లిక్ న్యూస్)** కార్మికుల సామాజిక ఆరోగ్య భద్రత లక్ష్యంగా నూతన స్ప్రీ ఆరోగ్య బీమా పథకంతో కార్మికుల జీవితాలకు ధీమా కల్పిస్తున్నామని ఈ పథకాన్ని కర్మాగారాలు, సంస్థల యాజమాన్యాలు, ఉద్యోగులు, కార్మికులు స్వచ్ఛందంగా సద్వినియోగం చేసుకోవాలని ఈఎస్ఐసీ ప్రాంతీయ డైరెక్టర్ ఎం.రామారావు కోరారు.
బుధవారం విజయవాడ, గుణదలలోని సంస్థ కార్యాలయంలో యజమానులు, ఉద్యోగుల రిజిస్ట్రేషన్ ప్రమోషన్ పథకం (ఎస్పీఆర్ఈఈ-2025) ప్రచార సామగ్రిని ఈఎస్ఐసీ ప్రాంతీయ డైరెక్టర్ ఎం.రామారావు. అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక రాజ్య బీమా సంస్థ 196వ సమావేశంలో స్ప్రీ పథకానికి ఆమోదం లభించిందని, ఈ పథకాన్ని ఉపయోగించుకుంటూ కర్మాగారాలు, సంస్థలు స్వచ్ఛందంగా నమోదుకు ముందుకురావాలని సూచించారు. ఈ పథకం ద్వారా యజమాని ప్రకటించిన తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చెల్లుబాట య్యేదిగా పరిగణించడం జరుగుతుందని, రిజిస్ట్రేషన్ ముందుకాలానికి ఎలాంటి కాంట్రిబ్యూషన్ లేదా ప్రయోజ నం వర్తించదన్నారు. రిజిస్ట్రేషన్ ముందు కాలానికి ఎలాంటి తనిఖీ లేదా గత రికార్డుల కోసం డిమాండ్ చేయడం జరగద న్నారు. జరిమానాల భయాన్ని తొలగించడంతో పాటు రిజిస్ట్రేష న్ ప్రక్రియను సరళీకృతం చేసిన ట్లు వివరించారు. ఈ పథకం రాకముందు నిర్దిష్ట సమయం లోపు నమోదు చేసుకోకపోతే చట్టపరమైన చర్యలు, పాత బకాయిల డిమాండ్ తలెత్తే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఈ స్ప్రీ పథకంతో ఆ అడ్డంకులు తొలగాయని, ఇప్పటివరకు నమోదుకాని కర్మాగారాలు, సంస్థలు తమ కార్మికులను ఈఎస్ఐ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ఈ పథకం వీలుకల్పిస్తోందని, త్వరితగతిన నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 69,632 కర్మాగారాలు, సంస్థలు నమోదయ్యాయని, దాదాపు 14 లక్షల మంది ఉద్యోగులు ఈ పథకం కింద ఉన్నారని ఎం.రామారావు వివరించారు.
కార్యక్రమంలో ఐఎంఎస్ డైరెక్టర్ వి.ఆంజనేయులు, స్టేట్ మెడికల్ ఆఫీసర్ డా. ఆర్.ప్రదీప్ కుమార్, కర్మాగారాల డైరెక్టర్ డి.చంద్రశేఖరవర్మ, బాయిలర్స్ డైరెక్టర్ బి.ఉమామహేశ్వర రావు, ఈఎస్ఐసీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ నవనీత్ పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 23 (రిపబ్లిక్ న్యూస్)** తెలుగుదేశం,జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవాడ సత్యనారాయణ పురంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య ప్రతి ఇంటికి కుటుంబ సభ్యులకు కరపత్రం ఇచ్చి ఏడాదిగా అందజేసిన సంక్షేమ పథకాలను అలాగే రానున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలియజేసి మై టిడిపి యాప్ నందు ప్రభుత్వంపై వారి స్పందన అలాగే వారి యొక్క సమస్యలను తెలుసుకుని చేయడం జరిగింది. ఆనంద్ సూర్య మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమము అభివృద్ధి ఏకకాలం లో చేస్తూ మొదటి ఏడాదే ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని నేరుగా ప్రభుత్వానికి తెలిసే విధంగా యాప్ ను ఫోటో తో సహా తెలుసుకోవటం ప్రభుత్వం యొక్క ముందుచూపుకు నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో 33వ డివిజన్ ఇన్చార్జి ఆర్ బి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గార్లపాటి విజయకుమార్, అధ్యక్షులు నారాయణ కోటేశ్వరరావు, బి ఎల్ ఎ మన్నే శివ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కోర్ కమిటీ సభ్యులు ప్రకాష్ నందిరాజు, కార్యదర్శి మంచికంటి ధనలక్ష్మి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాచూరి విజయలక్ష్మి, రాష్ట్రమహిళా కార్యదర్శి కల్పన, సోషల్ మీడియా చీఫ్ కోఆర్డినేటర్ కాశీనాధుని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐరాలా లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**ఐరాలా మండలం 23 జులై ( రిపబ్లిక్ న్యూస్ ):**



ఈ ఆగష్టు నెల 24 న గురువారం జరగనున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో ఐరాల మండలం లోని క్రింద తెలిపిన గ్రామాల నందు పూతలపట్టు శాసన సభ్యులు డా. శ్రీ కలికిరి మురళీమోహన్ గారు పాల్గొంటారు.- ఉ.09.00 గం.లకు కలికిరిపల్లి ఉ 10:30 గం.లకు ఇరువారంపల్లి ఉ11:00 గం.లకు తెల్లగుండ్లపల్లి మ.12:30 గం.లకు పొలకల మ.3:30 గం.లకు నెల్లిమందపల్లి కావున ఐరాల మండల పరిధిలోని రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ నాయకులు,నియోజకవర్గం నాయకులు, మండలం అనుబంధం కమిటీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇన్చార్జులు, వివిధ హెూదాల్లో వున్న ప్రతి ఒక్కరూ, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ మరియు పత్రికా విలేఖరులు , ఎలక్ట్రానిక్ మీడియా మరియు సోషల్ మీడియా మిత్రులు తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా జి. హరిబాబు నాయుడ తెలుగుదేశం పార్టీ ఐరాల మండల అధ్యక్షులు రిపబ్లిక్ మీడియా తో తెలుపుకున్నారు ".

# సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థికసాయం మంజూరు

**చెక్కులు అందజేసిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్**





**ఎన్టీఆర్ జిల్లా మైలవరం ప్రతినిధి, జులై 23 (రిపబ్లిక్ న్యూస్)** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశారు.మైలవరం మండలానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.5,62,577లు మంజూర య్యాయి. వీటికి సంబంధించిన చెక్కులను శాసనసభ్యులు కృష్ణప్రసాదు మైలవరం పట్టణంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో బుధవారం అందజేశారు.చెక్కులతో పాటు సీఎం చంద్రబాబు సందేశ పత్రాలను కూడా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వారికి అందజేశారు. లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఈ సొమ్మును సద్విని యోగం చేసుకోవాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం కి, శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎందరు నాయకులు ఉన్నా మారని పరిస్థితి

**ప్రజలకు తప్పని కష్టాలు**



**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, జులై 23 (రిపబ్లిక్ న్యూస్)** కంచికచర్ల మండలం చెవిటి కళ్ళు గ్రామం ఎప్పుడు వర్షకాలం వచ్చిన చెవిటికళ్ళు గ్రామం పరిస్థితి ఇది ఎందరు నాయకులు వచ్చిన మా గ్రామ పరిస్థితి మారడం లేదు ప్రతి సంవత్సరం వర్షంకాలం వాగు పొంగడం వల్ల గ్రామం నుంచి బైటికి వెళ్ళడానికి లేదు బైటి వాళ్ళు గ్రామంలోకి రావడానికి లేదు పిల్లలు స్కూల్ కి వెళ్ళడానికి వాగు దాటాలి ప్రాణాలతో చెలగాటం అయ్యింది మా బ్రతుకులు ఎన్నో సంవత్సరాల నుంచి రాజకీయ నాయకులను అడిగి అడిగి విసిగిపోయాము కనీసం మన జనసేన పార్టి నందిగామ నియోజకవర్గ ఇంచార్జ్ "శ్రీమతి తంబళ్ల పల్లి రమాదేవి" అన్న మా గ్రామ సమస్యని పట్టించుకొని ఎమ్ ఎల్ ఏ సౌమ్య గారికి తెలియజేసి మేడం గారికి కూడా తెలుసు అయిననూ మీరు తెలియజేసి సదురు నియోజకవర్గ ఎమ్ ఎల్ ఏ దృష్టికి తీసుకోని పోవాలని చెవిటికళ్ళు గ్రామ ప్రజల తరుపున మాట్లాడాలని కోరుకుంటు. చెవిటికళ్ళు గ్రామ జనసేన పార్టి జెట్టి సురేష్

# కాకినాడ తీరప్రాంత రక్షణకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి

## లోక్ సభలో ప్రస్తావించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడ, జులై 23:**

సముద్ర అలల కారణంగా కోతకు గురవుతున్న కాకినాడ తీర ప్రాంతాన్ని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ బుధవారం లోక్ సభ లో రూల్ 377 కింద ఈ అంశాన్ని లేవనెత్తారు. జాతీయ తీర పరిశోధనా కేంద్రం నివేదిక ప్రకారం కాకినాడ తీర ప్రాంతంలో 52.8% భూభాగం కోతకు గురవుతుందన్నారు, ఇది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధిమని,దీనివల్ల తీరప్రాంత గ్రామాలైన ఉప్పాడ, నేమాం, కొమరగిరి, అమీనాబాద్, సుబ్బంపేట వంటి గ్రామాల్లో ఇప్పటి వరకు 650 ఎకరాల భూమి,



1000 పైగా ఇళ్ళు సముద్రంలో కలిసిపోయినట్టు నివేదికలు చెబుతున్నాయన్నారు. ఈ సమస్య వల్ల మత్స్యకారులు, రైతులతో పాటు జాతీయ ఖ్యాతిగాంచిన ఉప్పాడ జమదాని చీరలు తయారు చేసే చేనేత కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.కోత రక్షణకు ఇప్పటి వరకు ఉపయోగించిన సీ వాల్స్, జియో బ్యాగ్స్ లు సత్ఫలితాలు ఇవ్వలేదని. శాశ్వత పరిష్కారం కోసం కాకినాడ కోస్టల్ ఎరోషన్ మిటిగేషన్ ప్రాజెక్ట్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ, జాతీయ తీర పరిశోధనా కేంద్రం (%చీజజ=%) సహకారంతో రూపొందించిందని, రూ. 323 కోట్లు వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్ట్ లో టెట్రాపాడ్, సీ వాల్స్, గ్రోయిన్స్, బీచ్ నరిష్మెంట్ తో కోతకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. హెూం మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్ట్ ను త్వరితగతిన ఆమోదించి, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (%చీణపిూ%) ద్వారా తక్షణం అమలు చేయాలని, తద్వారా కాకినాడ తీరప్రాంత ప్రజల ప్రాణాలు, ఆస్తులు, సంపదను కాపాడవచ్చునని తెలిపారు.

# ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కంటి దంత పరీక్షలు





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 23 (రిపబ్లిక్ న్యూస్)** ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్యూర్ విజన్ హాస్పటల్ వారి సౌజన్యంతో ప్యూర్ విజన్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత క్యాంపు నిర్వ హించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి తెలిపారు.ఈ ఉచిత క్యాంపు లో భాగంగా కంటి పరీక్షలు, దంత పరీక్షలు, షుగరు పరీక్ష, బిపి కొలెస్ట్రాల్ పరీక్షలను సుమారు వంద మందికి నిర్వహించారు. ఉచిత ఆరోగ్య పరీక్షలు ఊహించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి, మైక్రో బయాలజీ హెడ్ డాక్టర్ కే అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కొల్లేటి రమేష్, డాక్టర్ డి యుగంధర్, డాక్టర్ సర్వాణి, అధ్యాపకులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ నాగేశ్వరరావు, ప్యూర్ విజన్ కంటి ఆసుపత్రి నిర్వహకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం 2005 పై ఎన్టీఆర్ జిల్లా సహకార శాఖ అధికారులకు అవగాహన కార్యక్రమం.

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 23 (రిపబ్లిక్ న్యూస్)**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసా య సహకార శాఖ జిల్లా అధి కారులకు సమాచార హక్కు చట్టం 2005 పై జిల్లా మండల గ్రామ స్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమాలు జరపాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలను పురస్క రించుకొని సహకార శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ రీజినల్ ఆఫీసు సమావేశ మందిరం నందు సమాచార చట్టం 2005 పై సహకార శాఖ అధికారులకు అవగాహన అవగాహన కార్య క్రమన్ని ఏర్పాటు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఫ్యాకల్టీగా మల్లికార్జున ప్రసాద్ వర్క్ షాప్ నిర్వహించారు. దీనిలో జిల్లా సహకార అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా సహకార ఆడిట్ అధికారి అజిత కుమారి, విభాగ సహకార అధికారి కిరణ్ కుమార్ సహకార శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు సేవలు అందించేందుకు, సరైన సమాచారం త్వరితగతిన అందించేందుకు ఎంతో ఉప యుక్తంగా ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు.

### సీఎం సొంత నియోజకవర్గం కుప్పంలో

# సింగసముద్రం అంగన్వాడి టీచర్ అమృతవల్లి పసి పిల్లల పైన అమానుషానికి పాల్పడిన దుర్ఘటన



**కుప్పం జులై 23,రిపబ్లిక్ న్యూస్.**

రామ కుప్పం మండలం సింగసముద్రం గ్రామపంచాయతీ సింగసముద్రం గ్రామంలోని స్థానిక అంగన్వాడి కేంద్రంలో అమానుషానికి పాల్పడిన అంగన్వాడి టీచర్ అమృతవల్లి పసి పిల్లలపైన తన క్రూరత్వాన్ని, చాటుకుంటుంది. సింగసముద్రం గ్రామ నివాసైన కుమార్ %W/o% రేణుక వీరికి అఖిల 5 సం'రాలు పాపా ని అంగన్వాడి కేంద్రానికి పంపిస్తున్న తరుణంలో అమృతవల్లి ఆ పసిపాపని అన్నం వండే ప్రదేశంలో ఎవరూ లేరని తెలుసుకుని పసిపాపన అక్కడికి పిలిచి పాప పైన దుర్భసలాడి, కొట్టి తోసేస్తే పసిపాప వెళ్లి అప్పుడేఅన్నం వండి ఆ గంజినీరు ని పడిపోవడంతో ఎడమ ఎడమ చేయి పూర్తిగా కాలిపోవడం జరిగింది ఇంతటి కురవత్వానికి పాల్పడిన అంగన్వాడి టీచర్ అమృతవల్లి పైన స్థానిక అంగన్వాడి బాధితులు పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నారు, అమృతవల్లి పైన కఠినమైన చర్యలు తీసుకొని అంగన్వాడి కేంద్రాన్ని మరియు ఆ విద్యార్థులు విద్యా భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాం. ఈ విషయం పైన అధికారులు నిర్లక్ష్యం చేస్తే జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు.



# బుద్ధుడికి కంచెవేసి, అవమానిస్తారా

**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్)**

**జూలై 23**




ఇది బౌద్ధుల ఆత్మగౌరవంపై దాడి.. దీన్ని సహించంఆగస్టు 9న భిక్కు సంఘాలు, బౌద్ధ సంఘాలు మదనపల్లెకు చేరుకుంటాం బౌద్ధంపై అణచివేతను ఐక్యంగా ఎదుర్కొంటాంఅల్ ఇండియా భిక్కు సంఘం నేత భంతే సద్దారక్కిత మీ వై గంగాధర్ బాస్ జై భీమ ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పి టీఎం శివ ప్రసాద్,,ముత్యాల మోహన్ మరియు బాస్ నాయకులు పాల్గొనడం జరిగినది

# నాసిరకం మద్యం రూ.99 కే తెచ్చిన ఘనత చంద్రబాబుదే

## వేదించేందుకే మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్ -మైనార్టీ నేతల విమర్శ







**అనంతపురం కార్పొరేషన్, జులై 23 ( రిపబ్లిక్ న్యూస్ ) :**

దేశంలో ఏ రాజకీయ నాయకుడు చెప్పని విధంగా నాణ్యమైన మద్యం ఇస్తామంటూ హామీ ఇచ్చి రూ.99కే నాసిరకం మద్యం తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకు మాత్రమే దక్కుతుందని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం మైనార్టీ నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ ,రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాగజ్ ఘర్ రిజ్వాన్,మహిళా నాయకురాలు కమర్ తాజ్ లతో కలసి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి తిలోదకాలు ఇచ్చి కూటమి నేతలు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైసీపీ శ్రేణులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు రెడ్ బుక్ లో పేర్లు రాసుకుని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దగ్గరగా ఉన్న వారిపై అక్రమ కేసులు పెడుతూ వేధిస్తున్నారని విమర్శించారు.ఎలాంటి అవినీతి మచ్చలేని 3 సార్లు ఎంపీగా వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ గా కొనసాగుతున్న మిథున్ రెడ్డిపై ఆధారాలు లేకున్నా అక్రమ కేసు పెట్టారన్నారు.లిక్కర్ స్కామ్ పేరిట అనేక మంది నాయకులపై కేసులు పెడుతున్నారని,వాస్తవానికి నాడు వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందా నేడు కూటమి ప్రభుత్వంలో లిక్కర్ స్కామ్ జరుగుతోందా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆధీనంలోనే మద్యం షాప్ లు నిర్వహించారని అలాంటప్పుడు స్కామ్ కు ఆస్కారం ఎక్కడ ఉందన్నారు.నేడు కూటమి నేతలే మద్యం షాప్ లు నడుపుతూ,24 గం. లు మద్యం అమ్మకాలు చేస్తూ,ఎంఆర్ పి కంటే అధిక ధరలకు అమ్ముతూ,విచ్చలవిడిగా బెల్ట్ షాప్ ల పేరిట దోచుకుంటు స్కామ్ లకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఎంపీ మిథున్ రెడ్డిని ఇబ్బంది పెట్టాలనే కేసు పెట్టారని,జైలులో సౌకర్యాలు కల్పించాలని హైకోర్టు ఆదేశించినా అమలు చేయడం లేదని విమర్శించారు.కూటమి నేతలు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వైసీపీ శ్రేణులు బయపడరని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంటే నడుస్తారని ఆయన స్పష్టం చేశారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ వైసీపీ ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కూటమి ప్రభుత్వం ఆడుతున్న నటకమే ఈ అక్రమ అరెస్టులు అని విమర్శించారు.లేని మద్యం కుంభకోణం కట్టుకథ అల్లి అందరినీ అరెస్ట్ చేసుకుంటూ పోతున్నారన్నారు.ఎల్లో మీడియా చంద్రబాబు దర్శకత్వంలో జరుగుతున్న అరెస్ట్ లేనని విమర్శించారు.

రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాగజ్ ఘర్ రిజ్వాన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులు ఎత్తేసే పరిస్థితి ఏర్పడటంతో డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారని విమర్శించారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏకెఎస్ ఫయాజ్,కార్పొరేటర్లు రహంతుల్లా, ఇషాక్,అభూ సాలెహా,కో అప్షన్ సభ్యులు షంషుద్దీన్ ,ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్రపాడు హుస్సేన్ పీరా,నాయకులు ఏ1రఫీ,దాదా ఖలీందర్ ,గుల్జార్ పేట దాదు,జావిద్,రియాజ్ ,మహబూబ్ బాషా ,ఆదామ్,అబ్బాస్,నిజాం,ఆసిఫ్,హుస్సేన్ పీరా,తబ్రేజ్,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు లేక గిరిజన విద్య అడవి పాలు

## ఉపాధ్యాయులను నియమించి,విద్యార్థులకు విద్యను,మధ్యాహ్నం భోజనం,ఉచిత విద్యా కానుకలు అందించాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ డిమాండ్

**చెంచు గిరిజన విద్యార్థులకు అందని ద్రాక్షగా మారిన విద్య**

**శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో ఉపాధ్యాయులు లేక మూతపడిన పలు పాఠశాలలు**

**గిరిజన విద్యార్థులకు అందని మధ్యాహ్న భోజనం**

**చెంచు గిరిజన విద్యార్థుల ఆకలి కేకలు**

**గిరిజన విద్యార్థులను పట్టించుకోని అధికారులు**

**జానాల గూడెం ఇందిలేశ్వరం చెంచుగూడెం, గాజులపల్లి చెంచుగూడెంలలో ఉపాధ్యాయులు లేక మూతపడిన పాఠశాలలు**

**పలు ఆశ్రమ పాఠశాలల్లో కొన్ని సబ్జెక్టు ఉపాధ్యాయులు లేక పదో తరగతి విద్యార్థుల అవస్థలు**









**ఆత్మకూరు జూలై 22 రిపబ్లిక్ న్యూస్:-** నంద్యాల జిల్లా, శ్రీశైలం ఐటిడిఏ పరిధిలోని జానాలగూడెం,ఇందిరేశ్వరం చెంచుగూడెం,గాజులపల్లి గూడెంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు,ఉపాధ్యాయులు లేక మూతపడ్డాయని, ఉపాధ్యాయులను నియమించి,మూత పడిన పాఠశాలను తెరవాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. ఈ సందర్భంగా గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జవహర్ నాయక్ మాట్లాడుతూ శివపురం పాలెం చెరువు కొట్టాల చెరువు శ్రీశైలం ఆశ్రమ పాఠశాలల్లో కొన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, ఉపాధ్యాయులు లేక పలు పాఠశాలు మూత పడ్డాయని,విద్యార్థులు తల్లిదండ్రుల వెంట అడవిబాట పడుతున్నారని,చెంచు గిరిజన విద్యార్థులు విద్య కు దూరమౌతున్నారని,గిరిజన విద్యార్థుల ఆకలి కేకలు వినిపిస్తున్నాయని,ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, విద్యాకానుకలు,విద్యార్థులకు అందలేదని,ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం చెంచు గిరిజనుల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంది కానీ, ప్రభుత్వ ఫలాలు వారికి సక్రమంగా అందటం లేదు. తరతరాలుగా చెంచు గిరిజనులకు వెంటాడుతున్న నిరక్షరాస్యత, అమాయకత్వం,తమ అవసరాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లలేని అమాయక పరిస్థితి,ప్రభుత్వ అధికారుల బాధ్యతారాహిత్యం, పర్యవేక్షణా లోపం, రకరకాల కారణాలవల్ల విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. గిరిజన విద్యార్థుల గురించి ఐటీడీఏ అధికారులు కానీ, జిల్లా ట్రైబల్ అధికారులు కానీ, స్థానిక విద్యాశాఖ అధికారులు కానీ పట్టించుకోవటం లేదు.కావునా అధికారులు వెంటనే స్పందించి జనాల గూడెం,ఇందిరేశ్వరం చెంచుగూడెం, గాజుల పల్లె చెంచుగూడెంలలోఉపాధ్యాయులను నియమించి, విద్యను, విద్యా కానుకలు, మధ్యాహ్న భోజనం అందించి గిరిజన విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన కోరారు.

# నగర సమగ్ర అభివృద్ధికి ప్రజల సహకారం కీలకము

**నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ విజ్ఞప్తి**

**సి అండ్ డి వేస్టేజ్ నిర్వహణకునూతన విధానం**

**తడి, పొడి చెత్తా వేర్వేరు చేసి ఇవ్వాలి**

**పశువులను రహదారులపైకి వదిలితే చర్యలు**

**24/7 సేవలు అందించేందుకు ప్రత్యేక బృందం**

**అర్హులందరు ఇళ్ళకు దరఖాస్తు చేసుకోవాలి**

**కర్నూలు, ప్రతినిధి జూలై 23 (రిపబ్లిక్ న్యూస్ )**

బుధవారం కర్నూలు నగర సమగ్రాభివృద్ధికి ప్రజల సహకారం కీలకమని, నగరాన్ని ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి పౌరుడు తమ సహకారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన నగరపాలక కార్యాలయంలోని విలేకరుల సమావేశం నిర్వహించారు.

**మెరుగైన పారిశుద్ధ్యానికి ప్రజల సహకారం కీలకం**

మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు నగర ప్రజలు సహకరించి, ఇకపై తడి, పొడి చెత్తా వేర్వేరు చేసి కార్పొరేషన్ సిబ్బందికి అందించాలని కమిషనర్ కోరారు. బహిరంగ ప్రదేశాల్లో, డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయోద్దని సూచించారు. సాలిడ్ వేస్టేజ్ మేనేజ్మెంట్ను సమర్థవంతంగా అమలు నిర్వహించగలిగితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహం లభిస్తుందన్నారు. తమ సిబ్బంది ఎంతలా కష్టపడుతున్నప్పటికి, ఆశించిన స్థాయిలో ప్రజల సహకారం లేకపోవడంతో కార్మికుల కష్టం వృథా అవుతుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా సంపూర్ణ సహకారం అందిస్తే మార్పు సుస్పష్టంగా కనబడుతుందన్నారు

**.సి అండ్ డి వేస్టేజ్ నిర్వహణకు నూతన విధానం**

భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు సరికొత్త విధానం తీసుకొస్తున్నామని కమిషనర్ వెల్లడించారు. ఆగస్టు 1 నుండి ప్రత్యేక నెంబర్ పెట్టి, వాటి ద్వారా నగర పరిధిలో సి %డ% డి వేస్టేజ్ సేకరించి, జొహరాపురం డంపింగ్ యార్డ్ వద్దనున్న సి % డ% డి వేస్టేజ్ మేనేజ్మెంట్ ప్లాంట్లకు తరలిస్తామని చెప్పారు. తద్వారా రీసైక్లింగ్ ప్రక్రియ చేపట్టి పునర్వినియోగానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ట్రాక్టర్కు రూ.500, టిప్పర్కు రూ.1000 చొప్పున రవాణా రుసుము మాత్రమే ప్రజలు చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఫలితంగా నగరంలో నిర్మాణపు వ్యర్థాలను లేకుండా చూడవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.



**పశువులను రహదారులపై వదిలితే చర్యలు**

నగర రహదారులపై పశువులను ఇకపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. రహదారులపై సంచరించే పశువులను ఆధీనంలోకి తీసుకొని, మూడు రోజుల్లోపు వచ్చిన యజమానులకు జరిమానా విధించి పశువులను అప్పగిస్తామని పేర్కొన్నారు. మూడు రోజుల్లోపు పశువులను తీసుకెళ్లని పక్షంలో వాటిని గోశాలకు తరలిస్తామన్నారు. వీధి శునకాల బెడద నివారణకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను రోజువారీ సామర్థ్య సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజలకు 24/7 కార్పొరేషన్ సేవలు: నగర ప్రజలకు 24 గంటలపాటు సేవలు అందించేందుకు సిబ్బందితో ప్రత్యేక బృందం, ఒక టోల్ ఫ్రీను త్వరలో ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. వాటిని ద్వారా తాగునీటి సమస్య, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, ఇతరత్రా సేవలను సులువుగా పొందవచ్చని సూచించారు.ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు: నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో వీధి వ్యాపారుల కోసం జోన్లను ఏర్పాటు చేయబోతున్నట్లు కమిషనర్ వెల్లడించారు. ఇకపై వీధి వ్యాపారులు ఎక్కడబడితే అక్కడ వ్యాపారం చేసుకోకుండా, ఆమోదయోగ్యం ఉన్న ప్రదేశాల్లో వ్యాపారం చేసుకునేందుకు వీలు కల్పిస్తామన్నారు. ఎవరీ జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడుతున్నామని, వీధి వ్యాపారులంతా సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి కోరారు.

సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందించాల్సిందే..కార్పొరేషన్, సచివాలయ సిబ్బంది ప్రజలకు సేవలు అందించాల్సినని, అందులో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో స్థాయిలో ప్రతి ఉద్యోగి తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, సమన్వయంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి లక్ష్యం

## ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన రెడ్డి



**కర్నూలు ప్రతినిధి జులై 23 (రిపబ్లిక్ న్యూస్ ):**
"రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. సస్యశ్యామలమైన రాయలసీమను నిర్మించేందుకు హంద్రీనీవా ప్రాజెక్ట్ కీలకంగా మారింది" అని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం కోడుమూరు మండలంలోని గార్గేపురం గ్రామంలో నిర్వహించిన "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న నేతలు, ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ శివారులోని హంద్రీ నదిలో నీటి విడుదలకు హారతి ఇచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%–%1996 మార్చి 11న అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టును ప్రారంభించారన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమలో నాలుగు జిల్లాలకు సాగునీరు అందేలా ఫేజ్–1, ఫేజ్–2 దశల్లో ప్రణాళిక రూపొందించారని గుర్తుచేశారు. టీడీపీ హయాంలోనే అధిక ప్రగతిఫేజ్ 1, ఫేజ్ 2 కలిపి ?13,635 కోట్ల పరిపాలనా అనుమతులు టీడీపీ ప్రభుత్వమే మంజూరు చేసిందని,?? ?11,535 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు వివరించారు.

2014%–%19 మధ్యకాలంలో రూ. 4,182 కోట్లు వెచ్చించి 80 శాతం పనులు పూర్తి చేశామన్నారు. కాలువ వెడల్పును 10 మీటర్ల నుంచి 16.5 మీటర్లకు పెంచినట్లు తెలిపారు. 40 టీఎంసీ నీరు తరలించే విధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. విపక్ష హయాంలో ప్రాజెక్ట్ కు నష్టమేజగన్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం ?515.78 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. పలు పనులు నంద్యాల జిల్లాలో ఆగిపోయాయని విమర్శించారు. 2021 జూన్ 7న జీవో నెం.30 ద్వారా ?1,977 కోట్ల అంచనాలను పెంచి బడ్జెట్ దోచుకునే యత్నం చేశారన్నారు. "సీమ బిడ్డ" అని చెప్పుకున్నా%ె% జగన్ రెడ్డి సీమకే అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వ కృషితో జలవనరుల పునరుజ్జీవనంప్రస్తుతం కూటమి ప్రభుత్వం హంద్రీనీవా ప్రాజెక్టుకు ?3,873 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. ఫేజ్ 1 కింద 1,98,000 ఎకరాలు, ఫేజ్ 2 కింద 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. మొత్తం 81 మండలాల్లో 33 లక్షల మందికి తాగునీరు అందే అవకాశముందని పేర్కొన్నారు. కాలువ సామర్థ్యాన్ని 3,850 క్యూసెక్కుల వరకూ పెంచామని తెలిపారు. 2014%–%19లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు ?12,441 కోట్లు,
2019%–%24లో జగన్ హయాంలో ?2,011 కోట్లు, ప్రస్తుతం 2024%–%25లో కూటమి ప్రభుత్వం ?6,613 కోట్లు కేటాయించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కౌశిక్ రెడ్డి, బుర్ర వెంకటేశ్వర్లు, రవి గౌడ్, ఇతర టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైల్వే బ్రిడ్జ్ కింద బురద ప్రయాణం సాగేది ఎట్లా?



**వికారాబాద్ జులై 23(రిపబ్లిక్ న్యూస్ ):** వికారాబాద్ మండల పరిధిలోని గోదాం గూడా రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షానికి బురద వచ్చి చేరింది. దింతోసర్పంపల్లి, గొట్టిముక్కుల, అంతారం, మోమిన్ కలన్, ఆయా గ్రామాల ప్రజలు వికారాబాద్ రావాలంటే అదే మార్గం గుండా రావాల్సి ఉంది. గతంలోనూ బ్రిడ్జ్ కింద గుంతల మాయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగేది. నేడు వరదతో బురద చేరడంతో వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## శ్రీ సత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**రాయికల్. జూలై 23.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలో శ్రీ సత్య హాస్పిటల్ గారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ ఎండి. డాక్టర్ శ్వేత ఎండి. అని స్థితియ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ మోహన్




**మెట్ పల్లి:జూలై 23.( రిపబ్లిక్ న్యూస్)** "ఒక మార్పు – అభివృద్ధికి మలుపు" అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధి లోని 9వ వార్డులో మరియు 20వ వార్డులో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించినారు కమిషనర్ శ్రీ టి మోహన్ మాట్లాడుతూ 9వ వార్డులో మరియు 20వ వార్డులో మురికి కాలువల వెంబడ పిచ్చి గడ్డి పెరిగిపోయినందున ఆ గడ్డిని తొలగిస్తున్నామని మురికి కాలువలు ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం జరుగుతుందని ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపినారు వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని వర్షపు నీరు ఆగకుండా చూసుకోవాలని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో సానిటరీ రెస్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

## వన మహోత్సవం లో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### మున్సిపల్ కమిషనర్ రవీందర్



**కోరుట్ల జులై 23 ( రిపబ్లిక్ న్యూస్)** ఈ రోజు కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని భాగంగా ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ స్వయంగా మొక్కలు నాటడం జరిగింది మరియు మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని మనిషికి ఒక మొక్క అనే నినాదం తో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వన మహోత్సవం లోప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆడబిడ్డ రెండు మొక్కలు నాటితే కోరుట్ల ఆకుపచ్చ కోరుట్ల మారుతుందని అన్నారు. మనం చెట్టును కాపాడితే, చెట్టు మనల్ని కాపాడుతుంది అలాగే చెట్టు నాటి వాటి సంరక్షణ చూడవలసింది మన బాధ్యతనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ ,అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్, ఇన్చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా సిబ్బంది టి.ఎం.సి శ్రీరాం,సి.ఓ లు సంధ్యా , గంగారాణి,మహిళా సంఘాల సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.





**ఇబ్రహీంపట్నం, జులై 23: (రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం రోజున జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి %బ్యా%. సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి ఫీవర్ రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి డాక్టర్లు సమయ పాలన పాటించాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.
రోగులకు డైట్ ఫుడ్ అందించాలి పాలు ఇడ్లీ బ్రెడ్ ఫ్రూట్స్ పోషక ఆహార పదార్థాలు అందించాల వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై అప్రమత్తంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు డెంగ్యూ మలేరియా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలి ఆరోగ్య కేంద్రంలో ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలి పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముండ్ల చెట్లు తొలగించి వెంటనే పండ్ల చెట్టును జామ నీ మాదా నిమ్మ సంబంధిత అధికారులకు సూచించారు.
కలెక్టర్ వెంట డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్,



ఇబ్రహీంపట్నం మండల్ తహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి :ఆత్రం. సుగుణక్క

**ఉట్నూర్ 23 జూలై (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ లో ఈ నెల 25న నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ఆత్రం.సుగుణక్క పిలుపునిచ్చారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు యువత తరలి రావాలని కోరారు. పెర్కగూడ జే.సి.ఎన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించే ఈ జాబ్ మేళా లో



50 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. సుమారు వేయ్యికి పైగా ఉద్యోగాలు కల్పిస్తామని, టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఐటీఐ, ఫార్మసీ డిప్లొమా కోర్సులు చదివిన యువతీ యువకులకు అవకాశాలున్నాయని చెప్పారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం వస్తుందని, ప్రభుత్వ ఉద్యోగం అందరికీ రావడం కష్టమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం కనీసం 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే జాబ్ మేళా వివరాల కోసం 8143402805,9492519669 సెల్ నంబర్‌లో సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్టి సెల్ రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్,రాజవ్వ, అవినాష్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేయాలి




**రాయికల్.జూలై 23:( రిపబ్లిక్ న్యూస్)**
సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. రాయికల్ మండలం ఇటిక్యాల,బోర్నపల్లి, చింతలూరు,వడ్డే లింగాపూర్లలో ఉపాధ్యాయులను కలిసి బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు అమలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయాలన్నారు. సీపీస్ ఉపాధ్యాయుల డిఎ బకాయిలు ప్రతి నెల చెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి లక్కడి రాజారెడ్డి,జిల్లా కార్యదర్శి దొంతి సతీష్ లు పాల్గొన్నారు.

## బంగారం మరియు వెండి వ్యాపారస్తులతో సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్‌సమావేశం.




**మెట్టుపల్లి జూలై 23 (రిపబ్లిక్ న్యూస్ )**
మెట్పల్లి పట్టణం లోని బంగారం మరియు వెండి వ్యాపారస్తుల అందరితో ఈ రోజు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా పట్టణం లో దొంగతనాలు మరియు నేరాలు నివారించుటలో భాగంగా %జ ×% వి అనిల్ కుమార్, %బా ×% కిరణ్ కుమార్ అందరి భాగస్వామ్యంతో పట్టణం లోని బంగారం షాప్ మరియు పరిసర ప్రాంతాలన్నీ అత్యాధునిక %జజ% కేమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది. దీనికి వ్యాపారస్తులందరు అత్యాధునిక %జజ% కేమారాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో బంగారం షాప్ ల వర్తక సంఘం అద్యక్షుడు బెజ్జారపు నవీన్ కుమార్ మరియు వారి సంఘం సభ్యులు 50 మంది వరకు పాల్గొనడం జరిగింది.

# లయన్స్ క్లబ్ జిల్లా నూతన ప్రాంతీయ చైర్మన్ పి.వి. సుధాకర్ రెడ్డి

**. నియామక పత్రం పంపిన లయన్స్ జిల్లా గవర్నర్ గోపాలకృష్ణ**

**. సుధాకర్ రెడ్డిని అభినందించిన ఎ.వి.ఆర్ ప్రసాద్, డాక్టర్ రవి కృష్ణ**



లయన్స్ క్లబ్ ల ప్రాంతీయ చైర్మన్ గా ఎంపికైన పి.వి .సుధాకర్ రెడ్డి

**నంద్యాల జులై 23( రిపబ్లిక్ న్యూస్) :** లయన్స్ క్లబ్ అంతర్జాతీయ సేవా సంస్థ నంద్యాల, కర్నూలు జిల్లాల ప్రాంతీయ చైర్మన్ గా నంద్యాల లయన్స్ క్లబ్ కు చెందిన పివి సుధాకర్ రెడ్డిని ఎంపిక చేసి లయన్స్ గవర్నర్ ఇల్లూరి గోపాలకృష్ణ నియమించారు. సుధాకర్ రెడ్డి గత సంవత్సరం జోనల్ చైర్మన్ గా,2023-24 సంవత్సరంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా చేసిన విశేష సేవలను గుర్తించి ప్రాంతీయ చైర్మన్ గా ఎంపిక చేసినట్టు లయన్స్ గవర్నర్ ఇల్లూరి గోపాలకృష్ణ తెలిపారు. నంద్యాల, నంద్యాల సేవా ప్రగతి,బేతంచెర్ల ,డోన్, , ఆదోని,కర్నూల్ నగరంలోని నాలుగు క్లబ్ లతో కలిపి ఏర్పాటు చేసిన రీజియన్ కు సుధాకర్ రెడ్డి చైర్మన్ గా వ్యవహరించి ఈ క్లబ్బులలో సేవా కార్యక్రమాలను పర్యవేక్షించి తద్వారా నంద్యాల కర్నూలు జిల్లాలో లయన్స్ క్లబ్బుల సేవా కార్యక్రమాలు విస్తృతం చేయడానికి ఈ సంవత్సరం కృషి చేయవలసి ఉంటుంది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి ఆయా పట్టణాలలో సేవా కార్యక్రమాలు ప్రజలకు చేరడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. సుధాకర్ రెడ్డి ప్రాంతీయ చైర్మన్ గా ఎంపికైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ ల సమాఖ్య మాజీ చైర్మన్ ఏవిఆర్ ప్రసాద్, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ సహదేవుడు, ఆడిటర్ వంకదారి గోపాల్ ,భవనాసి నాగ మహేష్, కసెట్టి చంద్రశేఖర్, రవి ప్రకాష్ ,శ్రీకాంత్, ఎంపీవీ రమణయ్య, బైసానీ రమేష్, మనోహర్ రెడ్డి, బాల అకాడమీ రవీంద్ర, అధ్యక్షులు సోమేశుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ లు అభినందనలు తెలిపారు.

# 11 క్వార్టర్ బాటిల్లు స్వాధీనం



క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్న ఎస్ఐ జగన్ మోహన్

**బండి ఆత్మకూరు, జులై 23, (రిపబ్లిక్ న్యూస్):-** మండల పరిధిలోని జిసి పాలెం గ్రామంలో ఎస్సై జగన్మోహన్ సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఆయన బుధవారం పోలీస్ సిబ్బందితో కలిసి అనుమానితుల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో గ్రామానికి చెందిన మాధవస్వామి వద్ద 11 క్వార్టర్ బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# పోలీస్ స్టేషన్ సందర్శించిన చిన్నారులు





**బండి ఆత్మకూరు, జులై 23, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండల పోలీస్ స్టేషన్ను కొంతమంది చిన్నారులు సందర్శించారు. నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలోని ఎల్కేజీ, యూకేజీ, ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ చదువుతున్న విద్యార్థులు పోలీస్ స్టేషన్ ల పనితీరు గురించి తెలుసుకోవాలని కోరడంతో స్కూలు యాజమాన్యం ఆ చిన్నారులను బుధవారం స్టేషన్కు తీసుకువచ్చారు. ఈ క్రమంలో ఎస్సై జగన్మోహన్ చిన్నారులకు పోలీస్ స్టేషన్ పనితీరు, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల పనితీరు వంటి అంశాలను వివరించారు. చిన్నపిల్లలు పోలీస్ స్టేషన్ సందర్శించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులతో కలిసి ఒక ఫోటో తీసుకున్నారు. కాగా చిన్నతనంలోనే పోలీస్ శాఖ పై అవగాహన కలిగి ఉంటే వారికి పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందన్నారు. భావి భారత పౌరులకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరం అని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అక్బర్, మహిళ హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి, కానిస్టేబుల్ తిరుమలేష్, వెంకటేశ్వర్లు, శివలింగం ఇతర సిబ్బంది, స్కూలు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హంద్రీ నీవా విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్





**కర్నూలు, ప్రతినిధి జూలై 23 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు నగరానికి నీటి సమస్య తలెత్తకుండా నీటి పారుదల సలహా మండలి సమావేశ తీర్మానం ప్రకారం హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీరు విడుదల అవుతున్న సమయంలోనే గాజులదిన్నె ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా హెచ్ఎన్ఎస్ఎస్ డిఈ ని ఆదేశించారు.బుధవారం కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామం వద్ద హంద్రీ నీవా విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హంద్రీ నీవా ను పరిశీలిస్తూ నీటి ప్రవాహం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.. గతంలో మాదిరిగానే ఈసారి కూడా హంద్రీ నీవా నీటితో 68 చెరువులను కూడా నింపే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీర్ లను ఆదేశించారు%ా% అదే విధంగా కాలువ వెంబడి ఉన్నటువంటి కృ ష్ణగిరి రిజర్వాయర్, పత్తికొండ రిజర్వాయర్ మరియు అన్ని తూముల ద్వారా ఆయకట్టుకు నీటిని ఇవ్వాలని కలెక్టర్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఇంజనీర్లను ఆదేశించారు..కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఇంచార్జి ఈ ఈ ప్రసాద్ రావు, డి ఈ ఈ కొండన్న, చెన్నయ్య, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యంగా వెలుగు చూసిన విద్యార్థుల మధ్య కొట్లాట...

**రెండు కాళ్లు విరిగిన కార్తీక్**

**కార్తీక్ పట్ల ఉపాధ్యాయులు కనీకరం చూపించలేదని తల్లి ఆవేదన**






**అవుకు జులై 23 (రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల జిల్లా అవుకు మండలం చర్లోపల్లె లో ఇద్దరు విద్యార్థుల మధ్య గొడవలో ఓ విద్యార్థి 2 కాళ్లు విరిగిన ఘటన చోటు చేసుకుంది.కార్తీక్ తల్లి తెలిపిన వివరాల ప్రకారం%అవుకు మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కార్తీక్ తోటి విద్యార్థులతో గొడవ పడడం జరిగింది ఈ నేపథ్యంలో కార్తీక్ పై తోటి విద్యార్థి వాళ్ళ అన్న వచ్చి పడడంతో రెండు కాళ్ళు విరగటం జరిగిందిగమనించిన పాఠశాల ఉపాధ్యాయులు కనీస బాధ్యతతగా హాస్పిటల్ కి తీసుకుపోకుండా కార్తీక్ ను నేలపై పడుకోబెట్టి కార్తీక్ తల్లికి ఫోన్ చేసి విషయం చెప్పడం జరిగింది తల్లి వచ్చి ఆసుపత్రికి తీసుకెళ్లగా ఒక కాలు పూర్తిగా విరిగినట్లు వైద్యులు వెల్లడించారు. దీంతో కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న కుటుంబంలో ఇలాంటి ఘటన చోటు చేసుకోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఉపాధ్యాయలు కార్తీక్ విషయంలో ఇంత జరిగిన కనీస బాధ్యతగా ఆసుపత్రికి తీసుకొని వెళ్లకుండా... తల్లికి ఫోన్ చేసి కార్తీక్ ను తీసుకొని వెళ్ళు అని అన్నారని ఆవేదన వ్యక్తం చేసింది.ఎంఈఓ విద్యార్థి తల్లిదండ్రులను పిలిపించి జరిగిన సంఘటనపై సమాచారం తెలుసుకున్నారు

# హెూంగార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ఆదిక ప్రదాన్యత

**హెూంగార్డ్ యూనిట్ ఇన్స్పెక్షన్ లో భాగంగా హెూంగార్డ్ ల కవాతును పర్యవేక్షించి దర్బార్ నిర్వహించిన కమాండెంట్ ఎం.మహేష్ కుమార్**





**నంద్యాల క్రైం, జులై 23, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు హెూమ్ గార్డ్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ గారు హెూంగార్డ్ యూనిట్ల పరిశీలన నిమిత్తం నంద్యాల జిల్లాకు విచ్చేసి బుధవారం హెూంగార్డ్ కవాతును పర్యవేక్షించి వారి వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించారు. కవాతు చక్కగా ప్రదర్శన చేసిన హెూంగార్డులను అభినందించారు. అనంతరం హెూంగార్డులకు దర్బార్ పెరేడ్ నిర్వహించారు. అనంతరం కమాండెంట్ గారు హెూంగార్డ్ దర్బార్ నిర్వహించి ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా పలకరించి వారి సమస్యలను అడుగగా హెూంగార్డ్ సిబ్బంది.... మేము రిటైర్మెంట్ అనంతరం మాకు ప్రభుత్వ పథకాలు వచ్చేలా చేయాలని కమాండెంట్ కి విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన కమాండ్ ఉన్నతాధికారులతో మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ హెూంగార్డ్ సంక్షేమానికి జిల్లా ఎస్పీ ఎంతగానో కృషి చేస్తున్నారని మీ యొక్క సంక్షేమం ఉచితంగా వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ దూరలవాట్లకు దూర%శీ%గా వుండి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని ఏదైనా అనుకోని ప్రమాదం సంబవించినప్పుడు డ్రైవింగ్ లైసెన్సు వుండటం వల్లన వచ్చే ఉపయోగాలు, డ్రైవింగ్ లైసెన్సు లేకపోతే వచ్చే నష్టాలు తెలియచేసారు. అలాగే ప్రతి ఒక్కరు పి.ఏం.జే.జే.బి.వై, పి.ఎం.ఎస్.బి.వై పాలసీలు తప్పకుండా రిన్యూవల్ చేసుకోవాలి. హెూంగార్డ్స్ పోలీసు వారితో సమానంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాలను ఆరికట్టడంలో పోలీసులకు వెన్నుదన్నుగా ఉంటున్నారని, హెూంగార్డ్స్ రాష్ట్రములో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, పండుగలు, వి.ఐ.పి, వి.వి.ఐ.పి. పర్యటనలకు వచ్చు సందర్భములలో పోలీసులకు వారి యొక్క సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలియజేశారు. ఇదే విధంగా హెూంగార్డ్స్ తమ సేవల్ని చిత్తశుద్ధితో నిర్వహించి నంద్యాల జిల్లా పోలీసు శాఖకి మంచి పేరు తేవాలని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ తో పాటు హెూంగార్డ్ డిఎస్పి ప్రసాద్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్, ఆర్.ఎస్.ఐ ఉమామహేశ్వర్ రెడ్డి, దాదాపీరయ్య, కాళీ శ్రీచరణ్ లు పాల్గొన్నారు.

# జిల్లాకు కొత్తగా ప్రొబేషనరీ సబ్-ఇన్స్పెక్టర్లుగా నియామకం

**జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసినప్రొబేషనరీ సబ్-ఇన్స్పెక్టర్లు**



**నంద్యాల క్రైం, జులై 23, (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలులోని ఏపీఎస్పీ 2వ బెటాలియన్ ట్రైనింగ్ సెంటర్‌లో నందు బేసిక్ ట్రైనింగ్ ఆయుధాలు, వ్యూహాత్మక శిక్షణను పూర్తి చేసుకొని నంద్యాల జిల్లాకు ప్రొబేషనరీ సబ్-ఇన్స్పెక్టర్లుగా రవి ప్రకాష్, ధనుంజయుడు, శ్రీకాంత్, అనిల్ కుమార్ నియామకం కావడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాని జిల్లా పోలీస్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించారు. వీరు నంద్యాల జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లలో ఐదు (05) నెలల పాటు శిక్షణ పొందడం జరుగుతుంది.

# దళితుల ద్రోహి ఎంఎస్ రాజు

**ముక్కీ మూలిగితే నీకొచ్చిన మెజార్టీ 300**

**దళిత బాలికకు న్యాయాలని కోరితే మొరుగుతున్నావ్..!**

**హెూంమంత్రి జిల్లా దాటే వరకు మమ్మల్ని ఎందుకు హౌస్ అరెస్ట్ చేయించావ్?**

**అగ్రవర్ణాల మోచేతి నీళ్లు తాగుతూ దళిత, గిరిజనులకు ద్రోహం చేస్తావా?**

**ఎమ్మెల్యే ఎంఎస్ రాజుపై వైసీపీ యువజన విభాగం సాకే చంద్రశేఖర్ మండిపాటు**

**ప్రభుత్వం వెంటనే దళిత,గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్**




**అనంతపురం క్రైమ్, జులై 23 ( రిపబ్లిక్ న్యూస్ ) :**

ఎస్సీ, ఎస్టీలు ప్రజాప్రతినిధులైతే దళితులు, గిరిజనులకు న్యాయం జరుగుతుందని రాజ్యాంగం రిజర్వేషన్లు కల్పించింది. ఆ రిజర్వేషన్ వల్ల ఎంతో మంది పార్లమెంట్‌కు, అసెంబ్లీకి ఎన్నికయ్యారు. అందులో భాగంగానే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలుగా గెలిచారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు దళితులకు అన్యాయం జరిగితే న్యాయం చేసే దిశగా ఆలోచించకుండా అదే దళిత, గిరిజన నాయకులపై సన్నాసులు అంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడు. దళితులకు న్యాయం చేయలేని ఎంఎస్ రాజు దళిత ద్రోహి అని వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపడ్డారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో దళిత బాలికపై సామూహిక లైంగిక దాడి చేశారు. మూడు రోజుల క్రితం ఆ బాలిక మగ బిడ్డకు జన్మనిచ్చింది. సర్వజనాస్పత్రిలో ఉన్న బాలిక ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ, యువజన విభాగం నాయకులు వెళ్తే పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారన్నారు. నెల రోజుల నుంచి కనీసం ఆ బాలిక హెల్త్ బులెటిన్‌ను కూడా ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లోనే హెూంమంత్రి అనిత మడకశిర పర్యటనకు వస్తున్నారని తెలిసి బాలికకు న్యాయం చేయడం కోసం మంత్రి పర్యటనను అడ్డుకుంటామని పిలుపునిచ్చాం. అయితే అగ్రవర్ణాలు వేస్తున్న బిస్కెట్లకు రుచిమరిగిన ఓ కుక్క వాళ్ల మోచేతి నీళ్లు తాగుతూ మొరుగుతోందన్నారు. వైసీపీ ఎస్సీ, ఎస్టీ నాయకులు దళితులకు న్యాయం చేయాలని పిలుపునిస్తే సన్నాసులు అంటూ మాట్లాడావన్నారు. పైగా ఈ జిల్లాలో ఎవరూ లేరా? అనంతపురం నుంచి వస్తున్నారు? అన్నాడు. బస్సులను కూడా మేం పంపుతాం రావచ్చు అని అన్నాడు. మేం ఒక్కటే అడుగుతున్నాం..! నీది అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం. అక్కడ (మడకశిరలో) టీడీపీలో నాయకులు, కార్యకర్తలు ఎవరూ లేరని నీకు టికెట్ ఇచ్చారా? అక్కడ ఓ నాయకుడు నామినేషన్ వేసిన తర్వాత లాబీయింగ్ చేసుకుని టికెట్ తెచ్చుకున్నావు. చివరకు మూడు పార్టీలతో కలిస్తే ముక్కిమూలిగితే కానీ 300 ఓట్లతో గెలిచావన్నారు. ఆ గెలుపు కూడా సందేహాస్పదమేనని ఫలితాలు వెల్లడించిన రోజు అక్కడ వైసీపీ అభ్యర్థి ఈరలక్కప్ప గెలిచినట్లు చెప్పి ఆ తర్వాత నిన్ను ప్రకటించారన్నారు. దళిత బాలికకు అండగా ఉంటూ హెూంమంత్రి పర్యటనను అడ్డుకుంటామని మేం చెప్పగానే ఎన్నడూ లేని విధంగా మా నాయకులను అర్ధరాత్రి నుంచే ఎందుకు హౌస్ అరెస్ట్ చేశారు? హెూంమంత్రి జిల్లా దాటే వరకు రాత్రి 9 గంటల వరకు గృహ నిర్బంధంలోనే ఎందుకు ఉంచారన్నారు. ఫ్రీగా బస్సులు పెడతానని అంటున్నావ్.. 5 బస్సులు కాదు.. 100 బస్సులు పెట్టు. దళిత బాలికకు అన్యాయం జరిగిన ఏడుగుర్రాలపల్లి పర్యటనకు మీ పోలీసులు, మీ ఎస్పీతో అనుమతి ఇప్పించు. ప్రజాసంఘాలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులంతా వస్తాం. 100 బస్సుల్లో ఒక్క సీటు ఖాళీగా ఉన్నా ముక్కు నేలకు రాస్తా..! ఎక్కడైనా సరే మమ్మల్ని పోలీసులు అడ్డుకుంటే నీ ముక్కు నేలకు రాస్తావా? పైగా మా పార్టీ అఫిషియల్ పేజీలో మేం ధర్నా చేసిన పోస్టుపై కామెంట్ చేశానని చెబుతున్నావ్.. నీ అఫిషియల్ పేజీలో నువ్వు మాపై మాట్లాడిన వీడియోకు ఎలాంటి కామెంట్స్ వస్తున్నాయో చూసుకో..! ఈ రోజు ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరుగుతుంటే ప్రశ్నించలేని, న్యాయం చేయలేని పరిస్థితిలో నవ్వు ఉన్నావ్.. దళితుల పక్షాన నిలబడకుండా అగ్రవర్ణాల తొత్తుగా మారావు. ఎస్సీ, ఎస్టీల ఓట్లతో రిజర్వేషన్‌లో గెలిచి అదే దళిత, గిరిజనులకు ద్రోహం చేస్తున్నావని సాకే చంద్రశేఖర్ మండిపడ్డారు.

# జన సురక్ష పథకాలతో సామాన్య ప్రజలకు భద్రత

**- జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె.ప్రియాంక**





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 23 (రిపబ్లిక్ న్యూస్)**

జన సురక్ష పథకాల ద్వారా సామాన్య ప్రజలకు భద్రత కల్పించడం జరుగుతోందని. ఈ పథకాలపై అవగాహన పెంపొందించుకొని సద్విని యోగం చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్‌డీఎం) కె.ప్రియాంక అన్నారు. జనసురక్ష పథకాలపై ప్రత్యేక ప్రచార కార్య క్రమంలో భాగంగా బుధవారం ఎనికేపాడులో జిల్లా లీడ్ బ్యాంక్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) బ్రాంచ్‌లో జన సురక్ష శిబిరాన్ని కె.ప్రియాంక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ వారి మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లావ్యాప్తంగా అర్హులందరూ నమోదు చేసుకునేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా 60 ఏళ్ల తర్వాత నెలకు రూ.వెయ్యి నుంచి రూ.ఐదు వేల వరకు కనీస పెన్షన్ లభిస్తుందన్నారు. చందాదారుడు మరణించినప్పు డు జీవిత భాగస్వామికి అదే పెన్షన్ లభిస్తుందన్నారు. పీఎం సురక్ష బీమా యోజన పథకంలో చేరినట్లయితే మరణం లేదా శాశ్వత వైకల్యం సంభవించిన సందర్భంలో రూ. రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, ఉచిత రూపే డెబిట్ కార్డు ప్రయోజనాలు తదితరాల పైనా అవగాహన కల్పించారు. బ్యాంకు మిత్రల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను సులభంగా పొందే అవకాశం ఉందని ఎల్‌డీఎం కె.ప్రియాంక తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌బీఐ మేనేజర్ సీహెచ్ నవీన్ కుమార్, ఎనికేపాడు బ్రాంచ్ మేనేజర్ వినోద్ పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మహాలక్ష్మి పథకం సంబరాలు..





**మెట్పల్లి జూలై 23 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల ప్రయాణం చార్జీలను ఆదా చేసుకున్న తెలంగాణ రాష్ట్ర మహిళా మణులందరికీ ఆర్థిక శుభాకాంక్షలు తెలుపుతూ డిపో మేనేజర్ అధ్యక్షతన సంబరాలు జరిపారు ముఖ్యఅతిథిగా మెట్ పల్లి డిఎస్పి రాములు హాజరయ్యారు ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత ప్రయాణం పేద మధ్యతరగతి మహిళలకు ఎంతో ఆసరా అందిస్తుందని అన్నారు డిపో మేనేజర్ , దేవరాజ్ మాట్లాడుతూ మెట్ పల్లి డిపో కు సంబంధించిన బస్సులలో కోటి యాభై లక్షల మంది ఉచిత బస్సు ప్రయాణాన్ని చేశారని అన్నారు డీఎస్పీ రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా మణుల కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తు లబ్ది పొందుతున్నారని ఆర్టీసీ ప్రయాణం పూర్తి భద్రతతో కూడుకున్న ప్రయాణమని మహాలక్ష్మి పథకం ద్వారా లబ్ధి పొందిన మహిళ మణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు ప్రయాణికులు విద్యార్థినిలు మెప్మా ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## కాలి నడకన వెళ్లి చికిత్స అందిస్తున్న వైద్యబృందం

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బజార్ హత్నూర్, :-బజార్ హత్నూర్ పి ఎచ్ సి పరిధిలో గల టెంబి గ్రామంలో చిమ్మనైక్ తండా కు దాదాపు ఐదు కిలోమీటర్ లు కాలినడకన వెళ్లి డాక్టర్ కుర్సెంగే భీంరావ్ అద్వర్యంలో చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి ని ఇచ్చే టీకాలను వేయటం జరిగింది అక్కడి జనానికి వైద్య చికిత్స లు అందించారు.వాన కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులైనమలేరియా, టైపాయిడ్,డయేరియా పట్ల జాగ్రత్తగాఉండాలని, పరిసరాల శుభ్రత, వ్యక్తి గత శుభ్రతలు పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని వ్యాధులు, వాటిలక్షణాలు,తీసుకోవల్సిన శ్రద్ద, జాగ్రత్తలను రోగులకు వైద్యులుఅవగాహనకల్పించా రోగులకు బీపీ, షుగర్, జ్వరం, తదితర రోగాలకు పరీక్షలు చేసి తగు మందులు, మాత్రలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి దివ్యారాణి, ఏ ఎన్ ఎం విజయ, ఆశ కార్యకర్త పంచాషీలా పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ సర్టిఫికెట్ల తయారుచేసిన నిందితుడుని పట్టుకున్న పోలీసులు

### 106 దొంగ సర్టిఫికెట్ లు,1 కంప్యూటర్, 1 ప్రింటర్ ,1 లామినేషన్ మెషిన్ స్వాదినం.




**కోరుట్ల ప్రతినిధి జులై 23, (రిపబ్లిక్ న్యూస్)** నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న రుద్రవీణ గోపాల్ ను అరెస్టు చేసినట్లు కోరుట్ల పోలీసులు తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోజు కోరుట్ల పట్టణానికి చెందిన రుద్ర వేణుగోపాల్ తండ్రి వెంకటేష్ వయసు 45 సంవత్సరాలు, కులం పద్మశాలి, నివాసం ఆదర్శనగర్, కోరుట్ల , అనునతను పోచమ్మ వాడ లో మంత్ర ఆన్లైన్ సెంటర్ నడిపిస్తూ గత రెండు సంవత్సరాల నుండి ఫోటోషాప్ ద్వారా దొంగ సర్టిఫికెట్లు ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ, బీటెక్ మెమోలు మరియు నకిలీ డెత్ సర్టిఫికెట్లు తయారు చేస్తూ అవసరం ఉన్నవారికి వాటిని అమ్ముతూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం రోజు కోరుట్ల పోలీసులు మరియు సి సి ఎస్ పోలీస్ వారు జాయింట్ గా నిందితుడి షాప్, మంత్ర ఆన్లైన్ సెంటర్ పైనా ఆకస్మిక దాడి చేసి నిందితుడు వేణుగోపాల్ నీ పట్టుకొని అతని వద్ద నుండి 106 నకిలీ సర్టిఫికెట్లు (పదవ, ఇంటర్, డిగ్రీ, పీజీ, బి టెక్ ఎక్స్పీరియన్స్, బర్త్, డెత్ సర్టిఫికెట్)ఒక కంప్యూటర్ ఒక ప్రింటర్ పేపర్ కటింగ్ మిషన్ లామినేషన్ మిషన్ ఒక మానిటర్ స్వాధీన పరుచుకుని , అతని మీద కేసు నమోదుచేసి,నిందితున్ని రిమాండ్ కి తరలించనైనది. నకిలీ సర్టిఫికేట్ల తయారు చేస్తున్న నిందితుని అరెస్ట్ చేయడంలో కృషి చేసిన సీ.ఐ కోరుట్ల సురేష్ బాబు, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ ఏం. శ్రీనివాస్ , ఎస్సై కోరుట్ల చిరంజీవి , ఎస్సై సి సి ఎస్ కె. రాజు, కానిస్టేబుల్ లు అఫ్రోజ్ , సాజిద్ , వినోద్, సురేష్, కమలాకర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై24రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో ఈరోజు నారాయణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన అన్ని మండలలు మరియు గ్రామాలకు సంబదించిన %జవీ=ఖీ% చెక్కులు 203 కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు 217 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ

? ప్రతి ఒక్క పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు

? గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడానికి 2 నుండి 3 సంవత్సరల వరకు సమయం




పట్టేదని ఒక్కో చెక్కు అయితే అది కాంగ్రెస్ పార్టీ వాడు అని తెలిస్తే చాలు ఆ చెక్కును ఇవ్వకుండా చింపేసిన రోజులు కూడా ఉన్నాయని ఎమ్మెల్యే గారు అన్నారు

? మా ప్రజా ప్రభుత్వం కానీ నేను కానీ పార్టీలకు అతీతంగా ఒక ఆడబిడ్డను కష్టపెట్టాలని ఉద్దేశం దూర్బుద్ధితో లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా చెక్కులను వచ్చిన వెంటనే వారికి అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు తెలిపారు ? రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి 10 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి మా ప్రభుత్వం అందిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు తదితర మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉన్నతాధికారులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి మల్లాపూర్ మండల ఎంపిటిసి జడ్పిటిసి ఎలక్షన్ల మండల కార్యశాల

**మల్లాపూర్ జూలై 23: (రిపబ్లిక్ న్యూస్ )**
నేడు భారతీయ జనతా పార్టీ మల్లాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికలు ఎంపిటిసి జడ్పిటిసి ఎలక్షన్లా మండల కార్యశాల మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు శ్రీ గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిధి లు జగిత్యాల్ జిల్లా బిజెపి అధ్యక్షులు యాదగిరి బాబు , మల్లాపూర్ మండల బిజెపి ఇంచార్జి వడ్డెపెల్లి శ్రీనివాసన్ అలాగే మల్లాపూర్ మండల ప్రభారీ పీసు రాజేందర్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీధర్మం వైపు మొగ్గు చూపుతుందని,నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్రామాల్లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం నుండి ఇస్తున్నారు అని, బిజెపి లో కుటుంబ పాలన లేదని, స్థానిక ఎన్నికలలో విజయం సాధించే దిశగా కార్యకర్తలు పని చేయాలని, దేశంలో ప్రతి పౌరుడు దేశాభివృద్ధికై పాటుపడాలని,దేశంలో ప్రతి పౌరుడి ఎదుగుదలే బిజెపి లక్ష్యమని, అది మనం నమ్మిన సనాతన ధర్మం తోనే సాధ్యమౌతుందని, మరియు త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు బిజెపి కే పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని, నేటి నుండి బిజెపి ప్రతి కార్యకర్త ఒక ఆయుధం గా మారి స్థానిక ఎన్నికల్లో బీజేపి అంటే ఏంటో చూపాలని, రానున్న ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంపీటీసీ, మరియు జెడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలని అన్నారు .ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల్ జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి,బిజెపి ఉప అధ్యక్షులు గుయ్య మల్లేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు పందిరి నాగరాజు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి వాకిటి తిరుపతి, బిజెపి ఉప అధ్యక్షులు భూమా గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు గుగ్లావత్ రాజేందర్, బిజెపి ప్రధాన కార్యదర్శి ఆకుల సతీష్ ,, కృష్ణమాచారి,కిషన్ మోర్చా అధ్యక్షులు కుర్మా రాజారెడ్డి, కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వేణు, మల్లాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు ముస్కరి రాజకుమార్ మరియు బూత్ అధ్యక్షులు గోవర్ధన్, శ్రీనివాస్,రాజగౌడ్,ఎర్ర రాజు,,కొడిమ్యాల రాజేందర్,,మనోజ్, వెంకటేష్, రాజు, రాజశేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై24రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంలో భాగంగా మహిళాలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన సందర్భంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు మరియు నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న లక్ష్యంతో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న లిగౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ

?? స్వయం సహాయక సంఘాలకు మొదటి ఏడాదిలో 21000 కోట్ల వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని పాఠశాలలు క్యాంటీన్లు స్కూల్ యూనిఫాంలో తయారీ వంటి ప్రభుత్వ పనులు మహిళలకు అప్పగిస్తూ వారికి ఉపాధి కల్పిస్తున్నామని వారు అన్నారు

?? మహిళా సంఘాల అభివృద్ధి ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని ఈ రుణాలు వారి కుటుంబాలలో కొత్త జీవనోపాధికి మార్గం వేస్తాయి, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు వారి జీవితాలలో భారీ మార్పులు తీసుకువస్తాయని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ఇదే మా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని వారు అన్నారు ?? గడిచిన బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి కూడా ఒక్క రేషన్




కార్డును ఇచ్చిన పాపాన పోలేదని పెళ్లయిన 10 సంవత్సరాలు గడిచిన పిల్లలు పుట్టి పెద్దగైన కూడా వారికి రేషన్ కార్డు గత ప్రభుత్వం ఇవ్వలేదని ?? ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే




అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తాం అన్న మాట ప్రకారము ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ఉద్దేశంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తున్నామని వారికి త్వరలోనే రేషన్ బియ్యాన్ని కూడా అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు అన్నారు??నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం అని పట్టణం లో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడోద్దనే ఉద్దేశంతో బాగంగా పట్టణం చుట్టూ లింకు రోడ్డులను కలిపే రింగు రోడ్డు ను ప్రారంభిస్తున్నాం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు నారాయణఖేడ్ %=ణూ% అశోక్ చక్రవర్తి,మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ గారు,తదితర ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్న తండ్రిని హత్య చేసిన కొడుకు



**పెద్దేముల్ జూలై 23 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గోట్లపల్లి గ్రామంలో ఘోరం చోటు చేసుకుంది .కన్న తండ్రిని సొంత కొడుకు హత్య చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం . ..వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గొట్లపల్లి గ్రామానికి చెందిన తలారి హనుమంతు (65) కు 5 మంది కొడుకులు అందులో మూడోవాడైన రవి (32) కొడుకు కు గత మూడు సంవత్సరాల కిందట భార్య మృతి చెందింది అప్పటినుంచి రవి మద్యానికి బానిసై వ్యసనంగా మారాడు. ఇదిలా ఉంటే తండ్రి హనుమంతు గత కొన్ని నెలల క్రితం పక్షవాతం రావడం తో ఆయన మంచానికే పరిమితం అయ్యాడు. అయితే ఈ క్రమంలో మద్యానికి బానిసైనా రవి తండ్రి హనుమంతు ,తల్లికి డబ్బుల ఇవ్వాలి అనే విషయంలో ప్రతిసారి గొడవపడేవారని తెలిసింది. ఈ క్రమంలోనే మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో పక్షవాతంతో పడి ఉన్న తండ్రి హనుమంతు పై దాడికి దిగాడు. దీంతో హనుమంతు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన విషయాని గమనించిన కొడుకు రవి అక్కడి నుండి పరారయ్యాడు. ఈ విషయంపై డైల్ 100 కు సమాచారం ఇవ్వడంతో పెద్దేముల్ మండలం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.


కొడుకు రవి .. (నిందితుడు)

## తాండూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్

### ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తున్నాం

### భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






**తాండూరు జూలై 23 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లాలో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్టుగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, తాండూర్ ప్రాంతాలలోని జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అలాగే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లను ఆయన వైద్యశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ మేరకు తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా ఆసుపత్రిలోని పలు వార్డులలో తిరుగుతూ ఎక్కడెక్కడ మరమ్మతులు చేపట్టాలో, ఏ ఏ సమస్యలు ఉన్నాయో వాటిని పరిశీలించారు. ముఖ్యంగా వర్షాకాలంలో లీకేజీ అవుతున్న వార్డులను పరిశీలించి వాటిపై ఆరా తీశారు. అలాగే హైదరాబాద్ రోడ్డు మార్గంలో గల మాత శిశువు ఆసుపత్రిని కూడా సందర్శించారు. అదేవిధంగా మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను కూడా సందర్శించి, అక్కడ కావలసిన మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా

కలెక్టర్ ప్రతిక్ జైన్ మీడియా తో మాట్లాడుతూ....

జిల్లా లోపల ఉన్న ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు జిల్లా ఆసపత్రిని కూడా సందర్శించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రిలో లీకేజీ లో ఉన్నాయని గుర్తించడం జరిగిందని వాటి మరమ్మత్తుల కోసం వెంటనే చర్యలు చేపడుతున్నట్లుగా తెలిపారు. అలాగే సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అప్రమత్తంగా ఉండి ,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే భారీ వర్షాల కారణంగా జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగిందని తెలిపారు.ఇందుకోసం జిల్లా కేంద్రంలో టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ ఎమ్ ఓ ఆనంద్ గోపాల్ రెడ్డి, తాండూర్ ఎమ్మార్వో తారా సింగ్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, మరియు వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# మహిళలకు అండగా ఆర్టీసీ సేవలు.

## తాండూరు డిపో పరిధిలో కోటి 30 లక్షల మంది ఉచిత ప్రయాణం చేశారు.

## బస్ డిపో మేనేజర్ సురేష్ కుమార్ -సంబరాలలో పాల్గొన్న మార్కెట్ కమిటీ బాల్ రెడ్డి

**తాండూరు జూలై 23 (రిపబ్లిక్ న్యూస్).**
పేద మధ్యతరగతి మహిళలకు ఉచిత ప్రయాణం అందించి మహిళలకు ఆర్థికంగా ఆర్టీసీ అండగా నిలిచిందని తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమై న నాటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది ఉచిత ప్రయాణం చేసిన సందర్భంగా బుధవారం తాండూర్ ఆర్టీసీ డిపోలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. తాండూరు డిపో పరిధిలో కోటి 30 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణం సాగించి రూ . 50.93 కోట్లుఆదా చేసుకున్నారని అన్నారు. ప్రతిరోజు సురక్షితంగా ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేరుస్తున్న డ్రైవర్లు,



కండక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీ సిబ్బందికి ఏం ఇబ్బందులు ఉన్నా తాము ముందుంటామని తెలిపారు.
తాండూరు ఆర్టీసి డిపో మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రయాణీ కులు మహిళలు అందరి సహకారంతో మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఈ ఘనత డ్రైవర్లు కండక్టర్ల కు దక్కుతుందని తెలిపారు. ప్రతి గ్రామానికి సమయానుకూలంగా బస్సులను నడిపించి ప్రయాణీ కులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకంపై వ్యాసరచన పోటీలు పాఠశాల విద్యార్థులకు నిర్వహించగా కందనెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన గాయత్రి , పూజ , ప్రసన్న, అనుబాయి , మదీనా అనే విద్యార్థినిలు విజేతలుగా నిలిచారు వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సోమ శేఖర్, నీరజా బాల్ రెడ్డి,ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సర్దార్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ తాండూర్ టౌన్ అధ్యక్షులు హబీబ్ లాల డిపో సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు చర్యలు చేపట్టండి

### శ్రావణమాసం లో దేవాలయాల వద్ద పారిశుద్ధ్య పనులను చేపట్టండి

### మున్సిపల్ కమిషనర్ కుబిజెపి నాయకుల వినతి

**తాండూరు జూలై 23 (రిపబ్లిక్ న్యూస్)**
గత రెండు రోజుల నుంచి తాండూర్ లో కురుస్తున్న భారీ వర్షాలకు మున్సిపల్ పరిధిలో లోని లోతట్టు ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని , అదేవిధంగా శ్రావణమాసం మొదలవుతున్న తరుణంలో అన్ని దేవాలయాల పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను నిర్వహించాలని తాండూర్ పట్టణ బీజేపీ నేతలు పేర్కొన్నారు. బుధవారం తాండూర్ పట్టణ బిజెపి అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో బిజెపి నాయకులు తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, బిజెపి నాయకులు భద్రేశ్వర్, అంతారం లలిత మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో కురుస్తున్న వర్షాల కారణంగా లోటట్టు ప్రాంతాలని వరద నీటి తో నిండుకున్నాయని వాటిని తొలగించాలని అదేవిధంగా వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందనున్న ముందస్తుగా బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణ మందులను పిచికారి చేయాలని అన్నారు. అదేవిధంగా శ్రావణమాసం లో కూడా దేవాలయ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని అన్నారు.




## తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్లలకు ప్రొటెక్షన్ కల్పించాలి : మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై24రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం టిఆర్ఎస్ కార్యాలయంలో ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ
తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్లలకు ప్రొటెక్షన్ కల్పించాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. నారాయణ ఖేడ్ లోని ఓ హాస్టల్లో బాలికలపై వార్డెన్ కుమారుడి అరాచకాలు దారుణమని మండిపడ్డారు. వార్డెన్, ఆమె కుమారుడిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రవీందర్ నాయక్, అభిషేక్ షెట్కర్, నగేశ్, రాజు నాయక్ తదితరులు ఉన్నారు.

## సీనియర్ నాయకుడు దిగంబరావ్ కి పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై24రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంరేగోడ్ మండలం లింగంపల్లి గ్రామ మాజీ మార్కెట్ చేర్మెన్ దీంగబెర్ రావ్ అనారోగ్యం హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూన్న విషయం తెలుసుకొని పరామర్శించి ధైర్యం గా ఉండాలని తెలియజేసిన లిరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి లి వారితోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి.పండరి రెడ్డి మాజీ ఎంపిటిసి .సంగన్న న్యాయవాది . తదితరులు పాల్గొన్నారు .

## పోచారం భాస్కర్ రెడ్డి గారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు యండి. దావూద్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై24రిపబ్లిక్ న్యూస్**
బాన్సువాడ నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సద్గురుహంలో ఎమ్మెల్యే కుమారుడైన
మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి గారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు
ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా పట్టణంలోని ఆయన నివాసంలో కలిసి పుష్ప గుచ్చమ్ అందజేసీ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు యండి. దావూద్

# దోపిడీ దొంగల ముఠా అరెస్ట్..

**- పోలీసుల అదుపులో 8 మంది..... తులం పావు బంగారం, రెండు కార్లు , 2 మోటార్ సైకిల్, 8 స్మార్ట్ ఫోన్ లు స్వాదినం.......**
**- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్.**

**జగిత్యాల జులై 23 (రిపబ్లిక్ న్యూస్)**
నేరస్తులు:
ఏ1: తరాల శ్రీకాంత్ బండి శ్రీకాంత్ తండ్రి: రాములు, 36 సంవత్సరాలు, ముదిరాజ్, నివాసం: కల్లెడ గ్రామం, జగిత్యాల రూరల్ మండలం, జిల్లా జగిత్యాల.
ఏ2: చెట్ల మల్లేష్ తండ్రి:గంగాధర్ 24 సంవత్సరాలు ముదిరాజ్, నివాసం: కల్లెడ గ్రామం, జగిత్యాల రూరల్ మండలం, జిల్లా జగిత్యాల.
ఏ3:పాలకుర్తి రాజు ఏడిబ్బిరి రాజు, తండ్రి:రమేష్, 33 సంవత్సరాలు, మున్నూరు కాపు, నివాసం బీరయ్య గుడి కమాన్ దగ్గర హనుమాన్ వాడ జగిత్యాల.
ఏ4: బడుసు మురళి తండ్రి: భూమయ్య, 45 సంవత్సరాలు, కులం: మున్నూరు కాపు, నివాసం :సుద్దపల్లి గ్రామం పెగడపల్లి మండలం,జగిత్యాల జిల్లా.
ఏ5:ఉల్లెంగుల సతీష్ తండ్రి:యాదయ్య ,45 సంవత్సరాలు, విద్యానగర్ జగిత్యాల
ఏ6: ఏలేటి మోహన్ రెడ్డి తండ్రి: రాజేశ్వర్ రెడ్డి 21 సంవత్సరాలు ,రెడ్డి, నివాసం: లక్ష్మీదేవి పల్లె గ్రామం సారంగాపూర్ మండల్ జిల్లా జగిత్యాల.
ఏ7:అన్నారపు రఘు తండ్రి: రాజేశం, 20 సంవత్సరాలు, కులం: కుమ్మరి, నివాసం:రేచపల్లి గ్రామము, సారంగాపూర్ మండల్, జిల్లా జగిత్యాల.
ఏ8: బండి మధు తండ్రి: లచ్చన్న, 25 సంవత్సరాలు, ముదిరాజ్ నివాసం:రేచపల్లి గ్రామము, సారంగాపూర్ మండల్, జిల్లా జగిత్యాల.
ప్రాపర్టీ రికవరీ:
1) తులం పావు బంగారం విలువ 50,000/-
2)ఫోన్ పే ద్వారా 1,00, 000/-రూపాయలు
3) 2 మోటార్ సైకిల్, రెండు కార్లు
4) 8 స్మార్ట్ ఫోన్ లు




వివరాల్లోకి వెళితే 22-7-2025 రోజున మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కల్లెడ నుండి జగిత్యాలకు అతని యొక్క సొంత పనిమీద వస్తున్న క్రమంలో తరాల శ్రీకాంత్ ఏ బండి శ్రీకాంత్ అనే వ్యక్తి ఫోన్ చేసి ఫిర్యాది ని ఎక్కడున్నావని అడిగి తెలుసుకుని బీరయ్య గుడి వద్దకు హనుమాన్ వాడ జగిత్యాలకు రాగానే అక్కడ బండి శ్రీకాంత్, పాలకుర్తి రాజు, చెట్ల మల్లేశం అను ముగ్గురు వ్యక్తులు ఫిర్యాది ని పాలకుర్తి రాజు ఇంటిలోకి తీసుకెళ్లి కొట్టి బెదిరించి అతని వద్ద ఉన్న తులంపావు బంగారం దోపిడీ చేసి మరియు బండి శ్రీకాంత్ ఒక లక్ష రూపాయలు ఫోన్ ద్వారా ఫోన్ పే చేయించుకున్నాడు. తర్వాత 03:00 గంటల నుండి 03:30 గంటల సమయం మధ్యలో బండి శ్రీకాంత్, చెట్ల మల్లేశం, మరో ఇద్దరు వ్యక్తులు ఉల్లెంగుల సతీష్, బడుసు మురళి లు కలిసి %ఝా02జూ%3666 గల తెల్ల రంగు కారులో బలవంతంగా సారంగాపూర్ అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి కొట్టి మరల కత్తితో బెదిరించి ఇంకా డబ్బులు కావాలని ఇవ్వకుంటే చంపుతామని కూడా బెదిరించినారు తరువాత బండి శ్రీకాంత్ ఏలేటి మోహన్ రెడ్డి అను వ్యక్తిని పిలిచి విషయం చెప్పి వచ్చిన డబ్బులు అందరం పంచుకుందామని తెలుపగా ఏలేటి మోహన్ రెడ్డి అను వ్యక్తి అన్నారపు రఘు, బండి మధు అను వారిని పిలిచి విషయం చెప్పగా వారు కూడా అందుకు సరే అని ఒప్పుకుని తర్వాత ఒక టూ వీలర్ బండి %ఝా18-ఎ%-1246 పైన కల్లెడ కు వేరే ఇద్దరు వ్యక్తులు వచ్చి తీసుకెళ్ళి ఇంకా డబ్బు బంగారం కావాలని బెదిరించినారు అప్పుడు ఫిర్యాదుదారుడు వాళ్ల యొక్క అమ్మ మీద గల పుస్తెలతాడు తీసుకుని వాళ్లకు ఇవ్వబోతే అట్టి పుస్తెలతాడును వారు తీసుకోక అది అమ్మి డబ్బులు తేవాలని బెదిరించి జగిత్యాలకు వారి యొక్క బైక్ పై కూర్చోబెట్టుకుని వచ్చినారు దానిని అమ్మి టవర్ దగ్గర గల బాలాజీ జువేల్లర్స్ లో అమ్మి డబ్బులు తీసుకుంటుండగా ఫిర్యాది యొక్క బావ అయిన తుమ్మనపల్లి రమేష్ వచ్చి ఆపినారు వెంటనే ఇట్టి విషయం తెలుసుకుని తుమ్మనపల్లి రమేష్ అనునతను ఫిర్యాదుదారుడుని పోలీస్ స్టేషన్ కు తీసుకువెళుతుండగా మళ్లీ ఆపి





బెదిరింపులకు పాల్పడినారు. అని ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి ఈరోజు తేదీ:23-7-2025 రోజున పై 8 మంది నిందితులను జగిత్యాల పట్టణంలో %ఝా21ఖీ%0252 గల కారులో కూర్చుని దోపిడీ చేసిన డబ్బులు పంచుకుందామని మాట్లాడుకుంటుండగా నిందితులను పట్టుకుని పోలీస్ స్టేషన్కు రిమాండ్కు తరలించనైనది. ఈ యొక్క దోపిడి దొంగల ముఠాను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించి నగదు బహుమతిని అందజేశారు.

## నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ గా ఎన్. ఉమా హారతి నియామకం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై24రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ రెవెన్యూ డివిజన్ కు సబ్ కలెక్టర్ పోస్ట్ మంజూరు అయ్యింది. ఈ మేరకు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు బుధవారం 6 రెవెన్యూ డివిజన్లకు సబ్ కలెక్టర్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ గా 2023 ఐఏఎస్ కేడర్ కు చెందిన ఎన్. ఉమా హారతిని నియమించారు. సివిల్ సర్వీసెస్ లో 3వ ర్యాంక్ సాధించారు. ఐఏఎస్ రెండవ దశ శిక్షణ పూర్తయిన అనంతరం 2023 బ్యాచ్ కు చెందిన ట్రేని ఆఫీసర్లకు ఈ మేరకు పోస్టింగు అందించారు.

## సంగారెడ్డి జిల్లాలో సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై24రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం అధికారంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని చెప్పారు. గురుకులాలు, వసతి గృహాలు అధికారులు తనిఖీలు చేయాలని పేర్కొన్నారు.

## మహిళలను కోటేశ్వరులు చేయడం ప్రభుత్వ లక్ష్యం'

### మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై24రిపబ్లిక్ న్యూస్**
అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండల కేంద్రం లో
మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. పుల్కల్ మండలం సింగూరు చౌరస్తా వద్ద ఫంక్షన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలను బుధవారం నిర్వహించారు. మహిళలు వ్యాపార రంగంలో రాణించేందుకు ఇందిర మహిళా శక్తి శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి సంబరాలలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై24రిపబ్లిక్ న్యూస్**
బాన్సువాడ పట్టణంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమమే ధేయంగా అనేక సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నారని, అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని మహాలక్ష్మి పథకం ద్వారా కల్పించారని, దీనికోసం ఇప్పటివరకు రూ. 6.680 కోట్లు కేటాయించారని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆర్టీసీ బస్టాండ్ లో జరిగిన మహాలక్ష్మి సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. కేవలం ఆధార్ కార్డు ఉంటే మహిళలకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నారని దీనివల్ల మహిళలకు ఎంతో సౌలభ్యం ఏర్పడిందని ఆర్టీసీకి ఆదాయం కూడా పెరిగిందని అన్నారు. ఒక్క బాన్సువాడ పరిధిలోనే సుమారు 1.63 కోట్ల మహిళలు ఉచిత బస్సులో ప్రయాణించారని దీనికోసం ప్రభుత్వం రూ. 62 కోట్లను చెల్లించిందని అన్నారు. ఈపథకం కర్ణాటక తర్వాత తెలంగాణలోనే అమలవుతుందన్నారు. దీనితో పాటు ఉచిత విద్యుత్తు పథకం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే బీసీల కోసం పోరాడుతున్నారని కులగణన దేశంలోనే ప్రథమమని సంక్షేమ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ముందు వరుసలో ఉందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, డిపో మేనేజర్ సరితాదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, నార్ల సురేష్, నార్ల రవీందర్, అలీబిన్ అబ్దుల్లా, యండి. దావూద్, అజీమ్, రెంజర్ల సాయిలు, ప్రజాప్రతినిధులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.